అవిరళకోశము

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. Domain. Gurukul Kangri Collection

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమరకోశము

సంస్కృతాంధ్ర వివరణము

ప్రథమ కాండము

సంపాదకుడు

శ్రీ చలమచర్ల వేంకటశేషాచార్యులు

ప్రచారకులు

లక్ష్మీ పబ్లికేషన్స్

హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

गुरुकुल कांगड़ी विश्वविद्यालय
कृपया पुस्तक के ऊपर कोई निशान आदि
न लगायें।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय, हरिद्वार

वर्ग संख्या..... आगत संख्या.....

पुस्तक—वितरण की तिथि नीचे अंकित है। इस तिथि सहित २० वें दिन तक यह पुस्तक पुस्तकालय में वापिस आ जानी चाहिए। अन्यथा १० पैसे के हिसाब से विलम्ब-दण्ड लगेगा।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
Forwarded free of cost, and with the compliments of the Department of Education, Government of India, New Delhi.
DONATION

అమరకోశము

సంస్కృతాంధ్ర వివరణము

(గురుబాల ప్రబోధికా, క్షీరస్వామి, అమరపదపారిజాత, టీకాసర్వస్వ, రామాశ్రమీ వ్యాఖ్యాసముల్లసితము)

ప్రథమకాండము

007382

సంపాదకుడు

శ్రీ చలమచర్ల వేంకట శేషాచార్యులు

ప్రచారకులు

శ్రీ జయలక్ష్మీ పబ్లికేషన్సు

హైదరాబాదు

1989

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమరకోశము - సంస్కృతాంధ్ర వివరణము

ప్రథమకాండము

ప్రథమ ముద్రణము - 1989

© శ్రీ చలమచర్ల వేంకట శేషాచార్యులు. సంపాదకుడు

This book is published with the Financial Assistance of the Tirumala Tirupati Devasthanams, Tirupati under their Scheme "Aid to publish Religious Books".

మరియు

తెలుగు విశ్వవిద్యాలయము వారి ఆర్థిక సహాయము పొందినది.

వెల రూ. 65/-

గ్రంథాలయ ప్రతి రూ. 100.

ప్రచారకులు :

శ్రీ జయలక్ష్మీ పబ్లికేషన్స్

3-35, రామమందిరం వద్ద, కూకట్‌పల్లి,

హైదరాబాదు - 500 872.

ఫోన్ - 263298.

ముద్రణ :

శివాజీ ప్రెస్సు,

4-4-53, గంజ్ బజారు,

సికిందరాబాదు - 500 003.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభినందనము

ప్రొ. పుల్లెల శ్రీరామచంద్రుడు
M.A Ph. D.
Emeritus Professor,
Dept. of Sanskrit, O.U.
Director. Sanskrit Academy,
Osmania University.

ఈ పదానికి ఇది అర్థం అని తెలియడానికి (శక్తిగ్రహానికి) పెద్దలు చెప్పిన సాధనాలలో కోశం ఒకటి. నిజానికి మిగిలినవాటి అన్నిటికంటె ఇది చాలా ప్రధానమైనదని చెప్పాలి. ఎందుచేతనంటే —

"శక్తిగ్రహం వ్యాకరణోపమాన కోశాప్తవాక్యాద్వ్యవహారతశ్చ,
వాక్యస్య శేషాద్వివృతేర్వదన్తి సాన్నిధ్యతః సిద్ధపదస్య వృద్ధాః"

అనే ప్రసిద్ధశ్లోకంలో చెప్పిన వ్యాకరణోపమాన వ్యవహారాదులద్వారా సిద్ధించిన విషయాలు, అనగా అర్థనిర్ణయాదులు కోశాలలో చేర్చబడి ఉంటాయి కదా.

కోశాలకు నిఘంటువులు అని ప్రాచీననామధేయం. నిఘంటువులు అతి ప్రాచీనకాలంనుంచీ మనదేశంలో ప్రచారంలో ఉన్నాయి. వేదాలలో ఉన్న పదాల నన్నింటినీ చేర్చి ఏర్పరచిన నిఘంటువు అతి ప్రాచీనమైనది. దీని వ్యాఖ్యానాలకు నిరుక్తాలని పేరు. ఇపుడు మనకు లభించే నిరుక్తం యాస్కుడు రచించినది. ఇది పాణినికంటె పూర్వం రచింపబడింది. అనగా యాస్కుడు క్రీస్తుకు పూర్వం 7వ శతాబ్దికి చెందిన పాణినికంటెకూడా పూర్వుడు. యాస్కుడు కూడా తనకుపూర్వం ఉన్న నిరుక్తాలను పరిశీలించి నిరుక్తం వ్రాసినట్లు కనబడుతుంది. నిఘంటువు రచించినవాడుకూడా యాస్కుడే అనే వాదం చాలామంది విమర్శకులు అంగీకరించలేదు. నిఘంటువులో ఉన్న ఒక్కొక్కపదం తీసికొని అది ఏ ధాతువునుండి ఏ అర్థంలో నిష్పన్నమైనదో చెపుతూ యాస్కుడు అక్కడక్కడ వేదమంత్రాల నుంచి ఉదాహరణ లిస్తాడు. ఉదాహరణలుగా ఇచ్చిన మంత్రాలలో ఏవైనా అప్రసిద్ధార్థాలైన పదాలుంటే వాటికి కూడా అర్థాలు చెప్పుకొంటూ పోతాడు. ఈ విధంగా కొన్నిచోట్ల నిరుక్త శాఖాచంక్రమణరీతిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడుస్తుంది. వేదాలకు మాత్రమే సంబంధించిన ఈ నిఘంటు - నిరుక్తాల ప్రధాన ప్రయోజనం వేదార్థజ్ఞానం. ఇవి ఒక విధంగా వేదవ్యాఖ్యారూపా లనవచ్చును.

వైదికనిఘంటువునే అనుసరిస్తూ లౌకికభాషకుకూడా సంబంధించిన పదాలను కూర్చిన నిఘంటువులు (కోశాలు)కూడా చాలాకాలంనుంచి ప్రచారంలో ఉన్నాయి. వేదవ్యాఖ్యానం వేదనిఘంటువుల ప్రయోజనమైతే, కావ్యరచనా ప్రవృత్తులైన కవులకు శ్రమలేకుండా శబ్దస్ఫూర్తిని కలిగించడం ఈ కోశాల ప్రయోజనం. వైదికనిఘంటువులకీ, లౌకికకోశాలకీ మధ్య ఉన్న కాలికమైన అంతరాన్ని (Time gap) వ్యాకరణగ్రంథాలు పూరించినాయి. వ్యాకరణ శాస్త్రానికి సంబంధించిన ధాతుపాఠ - గణపాఠ - ఉణాదిసూత్ర - లింగానుశాసనాదులు లౌకికకోశనిర్మాణానికి చాలా ఉపకరించి ఉంటాయి. వైదిక నిఘంటువులలో నామవాచకాదులతోపాటు ధాతువులుకూడా చేర్చబడినవి. ఈ పదాలన్నీ వేదాలలోనుంచి సంగ్రహించడం జరిగింది. లౌకికకోశాలలో కేవలం నామవాచకాలూ, అవ్యయాలూ చేర్చబడ్డాయి. ఈ పదాలను ఏ ఒక్క గ్రంథం నుంచి సంగ్రహించడం జరగలేదు.

కోశాలు కవుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రచింపబడినాయనే విషయం గమనించి ఉన్నాం. అందుచేతనే కొందరు కవులుకూడా కోశాలు నిర్మించినట్లు చెప్పడం ఉన్నది. మురారి, మయూరుడు, బాణుడు, శ్రీహర్షుడు బిల్హణుడు కోశాలు నిర్మించినారట. శ్రీహర్షుడు శ్లేషకావ్యరచనకు ఉపయుక్తంగా ఉండేటట్లు "శ్లేషార్థపదసంగ్రహః"అనే కోశం రచించినాడట. అమరసింహుడు కూడా కవియే అని ప్రసిద్ధి. వివిధశాస్త్రాలకి సంబంధించిన ఎక్కువ ఉపయోగించే పదాలనుకూడా ఈ కోశాలలో చేర్చడంచేత కవులకు ఆ యా శాస్త్రాలు అభ్యసించవలసిన అవసరంకూడా చాలా తగ్గింది.

కోశాలలో రెండువిధాలు ఉన్నాయి. ఒకే అర్థం గల అనేకపదాలను (పర్యాయపదాలను) ఒకచోటకు చేర్చి వ్రాసినవి కొన్ని కోశాలు, రెండు లేక అంతకంటె అధికమైన అర్థాలుగల పదాలను (నానార్థపదాలను) కూర్చి వ్రాసినవి కొన్ని. మొదటితరగతికి చెందిన కోశాలలో విషయానుపట్టి పర్యాయపదాలను కూర్చడం జరుగుతుంది. ఉదాహరణకి - దేవలోకానికి సంబంధించిన వస్తువుల, వ్యక్తులపేర్లన్నీ ఒకచోట, మనుష్యులకు సంబంధించిన విషయాలు చెప్పేపదాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందులోను ఆయాజాతులకు సంబంధించిన పదాలు ఒకచోట ఈ విధంగా కూర్చబడి ఉంటాయి. ఐతే చాలా పర్యాయపదకోశాలలో నానార్థపదాల సంగ్రహం కూడా ఉంటుంది.

పదాలను కూర్చడం విషయంలో కోశాలు వేరు వేరు పద్ధతులు ఆవలంబించాయి. కొన్నిచోట్ల పెద్దవస్తువుల పేర్లు ముందు, చిన్నవాటి పేర్లు తరువాత, కొన్నిచోట్ల పదాలలోని అక్షరాల సంఖ్యను పట్టి, కొన్నిచోట్ల ఆద్యక్షరాలనుపట్టి, కొన్నిచోట్లలో అంత్యాక్షరాలనుపట్టి పదాలకూర్పు జరిగింది. ఈనాడు వాడుకలో ఉన్న అక్షరక్రమాన్ని అనుసరించిన కోశనిర్మాణం భారతదేశంలో అధికంగా జరగలేదు. అందుకు కారణం ఇవి పర్యాయపదనిఘంటువు లవడమే. పర్యాయ పదాలను కూర్చేటప్పుడు అక్షరక్రమం పాటించడం కుదరదు కదా ? ఇంగ్లీషు భాషలో ఉన్న "థెసారస్" (Thesaurus) లలో కూడా వర్ణక్రమానుసరణ ఉండదు కదా? ఒక్కొక్కపదాన్ని తీసికొని దాని అర్థమో, అర్థాలో చెప్పేటప్పుడు మాత్రం వర్ణక్రమానుసరణం శక్యం అవుతుంది. అందుచేతనే సంస్కృతంలో కూడా నానార్థనిఘంటువులలో వర్ణక్రమం అనుసరించబడింది. కొందరు ఆద్యక్షరానికి బదులు అంత్యహల్లులక్రమం అనుసరించారు. అమరసింహుడు రచించిన నామలింగానుశాసనంలోకూడా దాదాపు 250 శ్లోకాలున్న నానార్థవర్గంలో ఈ పద్ధతి అవలంబింపబడింది. మేదినీకోశం అంతా నానార్థపదసముచ్చయరూపం అవడంచేత అక్షరక్రమానుసారంగానే ఉన్నది. ఒకహల్లుతోపూర్తిఅయ్యే పదాలలో ఉన్న రెండక్షరాలు, మూడక్షరాలు మొదలైన అక్షరసంఖ్యనుపట్టి పదాలు కూర్చి అర్థాలు చెప్పబడినవి. ఉదాహరణకు - ఒకే అక్షరం ఉన్న కాన్తశబ్దం(క) మొదట, రెండు అక్షరాలు ఉన్న (అర్క-అజ్క-ఆక మొ.) తరువాత, ఈ విధంగా కాన్త వదాలు త్రైక-కద్విక-కత్రిక-కచతుష్క-కపఞ్చక-కషట్క ఆనేపేర్లతో వరసగా కూర్చబడ్డాయి. మరొకవిశేషం ఏమంటే కద్విక-కత్రికాదివదాలు కూడా ఆద్యక్షర క్రమంలో (ఉదా-అశోక-ఆలకా-ఆబీక-ఆనీక మొ.) కూర్చబడినవి. ఈవిధానం నానార్థకోశాలలోనే వీలవుతుంది.

అతిప్రాచీనమైన కోశాలేవీ మనకిపుడు లభించడం లేదు. లభించినా ఆయా గ్రంథాలలో ఉన్న ఉద్ధరణ ద్వారా మాత్రమే మనకు తెలుస్తున్నాయి. వాటిని పరిశీలిస్తే ఒక్కొక్కపదం అర్థం ఒక్కొక్కశ్లోకంలోను శ్లోకార్ధంలోను ఇచ్చినట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కనబడుతుంది వెబర్‌కు మధ్యఆశియాలోని కష్టర్‌లో లభించిన ఎనిమిది శిథిల పత్రాలలో ఉన్న కోశం మనకు లభించే అతిప్రాచీనకోశం అని చెప్పవచ్చును. అది బౌద్ధపండితవిరచితమై ఉంటుంది. కాశికాకారుడు పేర్కొన్న 'నానార్థ కోశము,'కాత్యాయనరచితమైన నామమాల',వాచస్పతి రచించిన ''శబ్దార్ణవము", విక్రమాదిత్యుడు రచించిన "సంసారా వర్తము", వ్యాడి రచించిన 'ఉత్పలిని' ఇవన్నీ మనకిపుడు అలభ్యాలు.

క్రీ.శ. 12వ శతాబ్దికి చెందిన మేదినికరుడు నిర్మించిన మేదినీకోశం చివర ఇచ్చిన శ్లోకాలను పట్టి ఆతని కాలానికి ఎన్నికోశాలు లభ్యము అవుతున్నాయో తెలుస్తుంది.

''ఉత్పలినీ-శబ్దార్ణవ-సంసారావర్త - నామమాలాఖ్యాన్
భాగురి వరరుచి-శాశ్వత-వోపాలిత -రన్తిదేవ-హరకోషాన్
ఉమర-ఋభాజ్క-- హలాయుధగోవర్ధన - రభసపాలకృతకోషాన్
రుద్ర-అమర-దత్తా-ఆజయ-గఙ్గాధర - ధరణికోషాంశ్చ
హారావల్యభిధానం త్రికాండశేషం చ సువిచార్య
ఆపి బహుదోషం విశ్వప్రకాశకోషం చ సువిచార్య
వాగ్భటమాధవవాచస్పతి ధర్మవ్యాడి తారపాలాఖ్యాన్
ఆపి విశ్వరూపవిక్రమాదిత్యనామలిఙ్గాని సువిచార్య
కాత్యాయన వామనచన్ద్రిగోమిరచితాని లిఙ్గశాస్త్రాణి
పాణినిపదానుశాసనపురాణకావ్యాదికం చ సునిరూప్య
షట్మతగాథాకోషప్రణయన విఖ్యాతకౌశలేనాయమ్
మేదినికరేణ కోషః ప్రాణకరసూనునా రచితః".

అయితే పాణినివ్యాకరణం వచ్చి అంతకుపూర్వం ఉన్న వ్యాకరణాలన్నిటినీ విస్మృతిపథంలో పడిపోయేటట్లూ, తరువాత వచ్చినవాటిని నిష్ప్రభాలుగా నిలిచే టట్లు చేసిన విధంగా అమరసింహుడు 'రచించిన నామలింగానుశాసనం' ప్రచారం లోనికి రావడంతో ప్రాచీనకోశాలూ, అమరునికి తరువాత వచ్చిన కోశాలూకూడా మరుగున పడ్డాయి.

అమరసింహుని కాలాన్నిగూర్చి పండితులలో అభిప్రాయభేదాలు ఉన్నాయి. క్రీ.శ.6 వ శతాబ్దులమధ్యకాలంవాడై ఉంటాడని పాశ్చాత్యుల ఊహ. ఈతని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నామలింగానుశాసనం క్రీ.శ. రెండవశతాబ్దంలోనే చైనాభాషలోనికి అనువాదం చేయబడింది. (బహుశా ఇది వ్యాఖ్య కావచ్చును); అందుచేత ఇతడు క్రీస్తుశకం ప్రథమశతాబ్దికే చెంది ఉంటాడని మరికొందరి అభిప్రాయం. "ధన్వన్తరిక్షపణ కామరసింహ" ఇత్యాదిశ్లోకాన్ని పట్టి ఇతడు విక్రమాదిత్యుని ఆస్థానంలోని నవ రత్నాలలో ఒక డనే వాదం ఆమోదయోగ్యం కాదు. వివిధకాలాలకు చెందిన కవు లను దీనిలో గుదిగ్రుచ్చడం జరిగింది. ఏమైనా ఇప్పుడు లభ్యం అవుతున్న కోశా లలో "నామలింగానుశాసనం" అతిప్రాచీనం అనేమాట నిశ్చితం.

అమరసింహుడు బౌద్ధపండితుడు. మహాయానశాఖకి చెందినవాడు. ప్రార్థనా శ్లోకంలో బుద్ధుణ్ణి స్తుతించాడు. ఈశ్లోకానికి ఇతరదేవతాపరంగా కొందరు చెప్పే అర్థాలు అసంగతాలు; అనావశ్యకాలు. చాలమంది ప్రాచీనవ్యాఖ్యాతలు దీనిని బుద్ధపరంగానే వ్యాఖ్యానించారు. ఈనాడు చాలామంది ఆధునికపండితంమన్యులు ప్రచారం చేస్తున్న 'బౌద్ధజైనమతాలు వేరు హిందూమతం వేరు' అనే వాదం యథార్థం కాదు. కొన్నిసిద్ధాంతాలలో భేదం ఉన్నా ఇవన్నీ ఒకే సంప్రదాయం లోని అవాంతరభేదాలే. అందుచేత బౌద్ధులు వ్రాసిన గ్రంథాలు అంటరానట్లు మన ప్రాచీనులెవ్వరూ భావించలేదు. న్యాయవ్యాకరణాదిశాస్త్రాలకు జైనబౌద్ధుల ద్వారా ఎంతో అభ్యున్నతి లభించినది. దాదాపు పదహారు పదిహేడు శతాబ్దాల నుంచి నేటిపరకు బౌద్ధపండితులు రచించిన అష్టాధ్యాయీవ్యాఖ్య అయిన కాశిక, దానిపై జినేంద్రబుద్ధి రచించిన వ్యాఖ్య న్యాసమూ మొదలైనవి అవిచ్ఛిన్నంగా పఠనపాఠనాలలో ఉన్నాయి. ఈ నామలింగానుశాసనంకూడా ఇందుకు ఉదా హరణం. ఇతడు బౌద్ధుడవడంచేతనే స్వర్గవర్గంలో దేవతాసామాన్యవాచకాలైన పదాలు చెప్పిన తరువాత బౌద్ధుల ప్రధానారాధ్యదేవుడైన సనాతనబుద్ధునిపేర్లూ, ఆతని ప్రతికృతివంటివాడైన గౌతమబుద్ధుని పేర్లూ చెప్పి తరువాత ఇతరదేవతల పేర్లు చెప్పినాడు. మహాయానసిద్ధాంతంప్రకారం బుద్ధుడంటే ఐతిహాసికపురుషుడు కాడు. నిజమైన బుద్ధుడు లోకాతీతుడు, శాశ్వతుడు, అనంతుడు. ఈ ఐతిహాసిక బుద్ధుడు ఆ బుద్ధుని ఛాయ మాత్రమే :-

"According to Mahasaanghikas, the Buddha was not a historical person. The real Buddha was transcendental, super mundane, eternal and infinite. The historical Buddha was only a fictitious person sent by him to appare in the world, to assume hu-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

man body, to live like an ordinary human being and teach the Dharma to the habitants of the world"

—An Introduction to Madhyamika philosophy. J.S.Singh

అమరసింహుడు -

"సర్వజ్ఞః సుగతో బుద్ధో ధర్మరాజ స్తథాగతః
సమన్తభద్రో భగవాన్మారజి ల్లోకజిజ్జినః
షడభిజ్ఞో దశబలోఽద్వయవాదీ వినాయకః
మునీన్ద్రిః శ్రీఘనః శాస్తా మునిః"

అని నిత్యబుద్ధుని పేర్లు చెప్పి-

"శాక్యమునిస్తు యః
స శాక్యసింహః సర్వార్థసిద్ధః శౌద్ధో దనిశ్చ సః
గౌతమశ్చార్కబన్ధుశ్చ మాయాదేవీసుతశ్చ సః.

అని "త్వన్తాదాది న పూర్వభాక్" అన్న నియమాన్ని అనుసరిస్తూ, 'శాక్యమునిస్తు' అని ప్రారంభించి గౌతమబుద్ధుని పేర్లు చెప్పినాడు. ఈవిషయాలన్నీ ఇతని బౌద్ధత్వాన్ని స్పష్టీకరిస్తున్నాయి.

అమరసింహుడు పర్యాయపదాదులను చెప్పడంతోబాటు వాటి లింగాలను కూడా స్పష్టీకరించిఉండడంచేత దానికి 'నామలింగానుశాసనం' అనేపేరుపెట్టాడు. మూడుకాండల ఈగ్రంథంలో కేవలం 1500 శ్లోకాలలో సుమారు 20,000 పదాలు కూర్చి వాటికి ప్రామాణికములైన అర్థాలు ఇచ్చిన అమరసింహుని ప్రతిభ అనన్యసామాన్యము. అందుచేతనే ఈనాటికి కూడా దీనిలో కొన్ని శ్లోకాలైనా కంఠస్థం చేయని సంస్కృతవిద్యార్థి ఉండడనడంలో సందేహం లేదు. దీనికి దాదాపు 61వ్యాఖ్యానాలున్నాయి. వీటిసంఖ్యను పట్టి ఎంత ప్రచారప్రాధాన్యాలున్నాయో మనం ఊహించుకొనవచ్చు. ఇన్ని వ్యాఖ్యానాలున్నా యనగా ఈ వ్యాఖ్యానాలన్నింటిలోనూ క్రొత్త క్రొత్త విషయాలేవో ఉంటాయని అర్థంకాదు. ఈ గ్రంథం ఆసేతుహిమాచలమూ ప్రసిద్ధమై ఉండడంచేత ప్రతిప్రాంతంలోను ఆయా పండితులు, తమ తమ విద్యార్థులు మొదలైనవారికి ఉపకరించేవిధంగా వ్యాఖ్యలు వ్రాసినారు. ఆ వ్యాఖ్యానాల పేర్లు ఇవి ;- (1) అచ్యుతోపాధ్యాయుని 'వ్యాఖ్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రదీపము', (2) ఆశాధరుని 'క్రియాకలాపము' (3) కాశీనాథుని 'కాశిక', (4) క్షీరస్వామి 'అమరకోశోద్ఘాటనము' (5) గోస్వామి 'బాలబోధిని' (8) నయనానంద రామచంద్రుని 'అమరకౌముది' (7) నారాయణశర్మ 'అమరకోశపారిజాతము' (8) నారాయణవిద్యావినోదుని "శబ్దార్థదీపిక" (9) నీలకంఠుని సుబోధిని (10) పరమానందుని "అమరకోశమాల" (11) బృహస్పతి 'అమరకోశపంజిక (12) భరతమల్లికుని 'ముగ్ధబోధము' (13) భానుజీదీక్షితుని లేదా రామాశ్రమని వ్యాఖ్యా సుధ' లేదా 'రామాశ్రమి' (14) మంజుభట్టు 'గురుబాలబోధిని' (15) మధురేశ విద్యాలంకారుని 'సారసుందరి' (16) మల్లినాథుని అమరపదపారిజాతము' (17) మహాదేవతీర్థుని 'బుధమనోహర' (18) మహేశ్వరుని 'అమరవివేకము' (19) ముకుందశర్మ 'అమరబోధిని' (20) రఘునాథచక్రవర్తి 'త్రికాండచింతామణి' (21)రాఘవేంద్రుని'అమరకోశవ్యాఖ్య' (22)రామనాథుని'త్రికాండవివేకము' (23) రామప్రసాదుని వైషమ్యకౌముది' (24) రామాశ్రమని 'అమరకోశవ్యాఖ్య' (25) రామస్వామి 'అమరవృత్తి' (26 రామేశ్వరశర్మ 'ప్రదీపమంజరి' (27) రాయ ముకుటుని పదచంద్రిక (28) లక్ష్మణశాస్త్రి 'అమరవ్యాఖ్య' (29) లింగభట్టు 'అమరబోధిని' (30) లోకనాథుని 'పదమంజరి' (31) శంకరుని 'వ్యాఖ్యా మృతము'(32) శ్రీధరుని 'అమరటీక'(33) సర్వానందుని 'టీకాసర్వస్వం' (34) రంగాచార్యుని "అమరపద్యముకుటము" (35) బృహద్వృత్తి (36) అవ్వయ దీక్షితుని-(వ్యాఖ్య) (37) భానుదీక్షితుని 'గురుబాలబోధిని' (38) మాన్యభట్టు-(వ్యాఖ్య) (39) లింగయసూరి- (వ్యాఖ్య) (40) - "అమరకోశపదవివృతి" (41) -'కామధేను' (42) విష్ణుపండితుని- (వ్యాఖ్య) (43) భిక్షపతేగిరి 'అమరసూచిక' (44) ఆచార్యకృష్ణమిత్రుని 'అమరకోశటీక' (45) తిరువేంకటాచార్యుని 'నామ లింగానుశాసనవ్యాఖ్య' ("6) రవివర్మరాజు 'నామలింగానుశాసనవ్యాఖ్య (47) జాతవేదదీక్షితుని "నామలింగానుశాసనవ్యాఖ్య" (48, 49) కన్నడభాషలో రెండు వ్యాఖ్యలు (50, 51) తెలుగులో రెండువ్యాఖ్యలు (52) నాగదేవభట్టు తెలుగు వ్యాఖ్య (53) వమడి వెంకటరాయుని తెలుగువ్యాఖ్య (54) రామచంద్రధీవర్మ తెలుగువ్యాఖ్య (55) రస్తూరి మల్లకవి తెలుగువ్యాఖ్య (56) వెంకటేశ్వరుని తమిల వ్యాఖ్య (57) వైద్యనాథాధివర్మ తమిలవ్యాఖ్య (58) నామలింగానుశాసనపదవి వరణము (59) వెంగల లింగయసూరి అమరకోశపదవివృతి (60)రవివర్మరాజు నామలింగాను శాసనవ్యాఖ్య (61) సుభూతిచంద్రుని 'నామలింగానుశాసనవ్యాఖ్య'. చివరి పదిహేడు (17) వ్యాఖ్యల వ్రాతప్రతులు మద్రాసు ప్రాచ్యలిఖిత గ్రంథా గారంలో ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతభాషలో ఉన్న పదాలన్నీ ధాతువులనుండి (ఆ యా ప్రత్యయాల చేత) ఏర్పడినవని శాకటాయనాది వైయాకరణుల అభిప్రాయం. కొన్ని ధాతు నిష్పన్నములు కాకపోయినా చాలావరకు అట్టివే అని వైయాకరణులందరూ అంగీకరించిన విషయము. ఇంకా ప్రాతిపదికలకు చేర్చే తద్ధితప్రత్యయాలు ఉన్నాయి. అందుచేత ప్రతిపదానికీ వ్యుత్పత్తి (అది పుట్టిన తీరు) చెప్పేపద్ధతి ఈభాషలో అతి ప్రాచీనకాలంనుంచి నేటిదాకా బహుళప్రచారంలో ఉన్నది. నిశ్చితమైన అర్థజ్ఞానం దీని ప్రయోజనం. ఈ వ్యాఖ్యానకారు లందరూ ప్రతిపదానికీ వ్యుత్పత్తిని చూపి అర్థం చెప్పడానికి వ్యాఖ్యలు వ్రాసినారు. దీనిలో ఏ ఒక్క మంచివ్యాఖ్యానం ఉన్నా మనకు వ్యుత్పత్తిజ్ఞానం లభిస్తుంది.

మన ఆంధ్రదేశంలో తాళ్ళపాక తిరువేంకటాచార్యులు రచించిన గురుబాల ప్రబోధిక' అనే గ్రంథం పండితామోదం పొంది బహుళప్రచారంలో ఉన్నది. ఇది లింగాభట్టీయాది సంస్కృతవ్యాఖ్యానాలనుంచి వ్యుత్పత్త్యర్థాదులు సేకరించి తెలుగులో వ్రాసిన నామలింగానుశాసనవ్యాఖ్య. చాలాకాలంక్రితం ముద్రితమైన దీని ప్రతులు దుర్లభమైనాయి. ఈలోటు తీర్చాలనే అభిప్రాయంతో శ్రీచలమచర్ల వేంకటశేషాచార్యులుగారు "గురుబాలప్రబోధిక" పునర్ముద్రణానికి పూనుకున్నారు. అయితే గురుబాలప్రబోధికాకారుడు వ్యుత్పత్త్యర్థాలు చూపకుండా పదిలివేసినచోట్ల శ్రీఆచార్యులుగారు ఇతరమైన ప్రామాణికవ్యాఖ్యానాలనుండి ఆవిషయాలుగ్రహించి ఈగ్రంథంలో ఇచ్చినారు. భానుజిదీక్షితుని "రామాశ్రమి" క్షీరస్వామి, "అమర వదోద్ఘాటనము" 'అమరపదపారిజాతము' సర్వానందవరచితమని చెప్పబడే "టీకా సర్వస్వం" ఈ వ్యాఖ్యలన్నీ పరిశీలించి తమకు కావలసిన విషయాలు సేకరించి ప్రతిపదం ప్రక్కనా ఆ నిర్దేశాలు (refernces) ఇస్తూ శ్రీఆచార్యులుగారు చేసిన పని ఐదారుగురు పండితులు ఒక్కచోట కూర్చుండి పరస్పరసహకారంతో చేయ వలసిన పని. ఏ ఒక్క పదానికీ వ్యుత్పత్తి చూపకుండా విడవలేదు. అవ్యుత్పన్న పదాలకు (తు.చ.మొ) ఎవ్వరూ అవ్వజాలరు. ఇంతటి మహాపరిశ్రమ చేసి గురు బాలప్రబోధికనే కాకుండా తదస్పృష్టాలైన అనేకవిషయాలు కూడా సంస్కృత పండితలోకానికి అందజేస్తూన్న శ్రీ శేషాచార్యులుగారు సర్వదా ప్రశంసనీయులు. తిరువేంకటాచార్యులుగారు రచించినది గురుబాలప్రబోధికయే అనవచ్చును గాని శ్రీశేషాచార్యులుగారి రచనమాత్రం "గురుప్రబోధిక". ఇప్పుడు ప్రచురిస్తున్నది మొదటికాండం మాత్రమే. నిజానికి మిగిలినరెండుకాండలూ చాలా పెద్దవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాటినికూడా క్రమంగా వ్యాప్తిచేసి ప్రచురించే శక్తిని శ్రీశేషాచార్యులుగారికి అస్మదుపాస్యదైవమైన శ్రీరాముడు ప్రసాదించుగాక అని ప్రార్థిస్తున్నాను ఏదో విధంగా ఇలాంటి ఉత్తమగ్రంథాలు ప్రచారంలోనికి వచ్చి సంస్కృతభాషా వాఙ్మయాలను పునరుజ్జీవింపచేయాలనే తీవ్రవాంఛయే ఈ ప్రార్థనకు హేతువు.

ఎవరైనా సంస్కృతపండితులు కనబడినపుడు పంచషపదమాత్రనిష్ణాతులు కొందరు ఏదో పదం చెప్పి ''దీని కా అర్థం ఎలా వచ్చిందంటారు?'' అని అడగడమూ నాకు తెలియదని చెపితే తన సర్వజ్ఞత్వానికేమో లోపం వస్తుందని భావించి ఆ పండితుడు ఏదో ఒక తోచిన వ్యుత్పత్తి చెప్పడమూ చూస్తూ ఉంటాం. శ్రీ శేషాచార్యులుగారి ''గురుప్రబోధిక'' దగ్గర ఉంటే ఇలాంటి బాధలుండవని నా విశ్వాసం.

పుల్లెల శ్రీరామచంద్రుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవతరణిక

కోశవిశిష్టత :

[1]'సంతానోత్పాదనకై నరునికీ, ప్రజారక్షణకై రాజుకూ, కావ్యరచనకై కవికి కోశం తప్పనిసరి' అన్నాడొక కవి. [2]'కోశం భాషకు ప్రామాణ్యం పెంపొందిస్తుంది. అవ్యవస్థను తగ్గిస్తుంది. భాషాజ్ఞానం పెంపొందటానికి తోడ్పడుతుంది. కోశం అంటే పదాలకు అర్థాలను చెప్పే పట్టికలని స్థూలంగా సరిపెట్టుకోరాదు. అది ఆ భాష పదసంపత్తిని, సంస్కృతి వైభవాన్ని సమగ్రంగా కట్టెదుట సాక్షాత్కరించుకొనడానికి వినియోగపడే అఖండభాండాగారం. అందుచేతనే "కోశవాన్ ఆచార్యః" (కోశం చదివినవాడు పండితుడు) అనే సంస్కృత సూక్తి, "కోశమైనా చూడు అథవా దేశమైనా చూడు" అనే తెలుగు సూక్తి వాడుకలోకి వచ్చాయి. విజ్ఞానం సముపార్జించటానికీ, విషయాలు తెలిసికొనటానికి కోశాన్నయినా చూడాలి లేదా దేశాన్నయినా సందర్శించాలని దీని భావం'.

కోశస్వరూపం :

కోశశబ్దానికి కల అనేకార్థాలలో 'శబ్దసంగ్రహము' అనే అర్థాన్ని చాలా నిఘంటువులు పేర్కొనలేదు. లభిస్తున్న కోశాలలో ప్రాచీనమైన అమరకోశంలో కూడా ఈ అర్థం కనిపించదు. చాలా కోశాలు సముదాయం లేదా అర్థసముదాయమనే అర్థాన్ని పేర్కొన్నాయి. కాబట్టి మొదట సముదాయార్థంలో, అనంతరం అర్థసముదాయార్థంలో, క్రమంగా శబ్దసంగ్రహార్థంలోను కోశశబ్దం ప్రయుక్తమై ఉండవచ్చు.[3]

---

1. నరభూపౌ వినా కోశం ప్రజోత్పాదనరక్షయోః
   నైవ క్షమో యథా తద్వత్ కవిః కావ్యకృతావపి.
2. తెలుగు నిఘంటు వికాసం. పు. 1
3. కోశోఽస్త్రీ కుడ్మలే పాత్రే దివ్యే ఖడ్గపిధానకే,
   జాతికోశేఽథ సంఘాతే పేశ్యాం శబ్దాదిసంగ్రహే.
   (మేదినీ శాంత-8 శాంత-10)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిఘంటువు :

కోశశబ్దానికి నిఘంటువు, అభిధానం, అనుశాసనం అనే పర్యాయపదాలు కన్పిస్తున్నాయి. వీనిలో అతిప్రాచీనకాలంనుంచి మొదట వైదికశబ్దసమూహానికి పరిమితమై, పాణినికి పిమ్మట లౌకికశబ్దకోశాలకు కూడా వాడబడుతూ వచ్చినది నిఘంటుపదం. ఈనాడు మనకు లభించే సకలకోశప్రపంచానికీ మూలభూత మైనది నిఘంటువు. ఇటువంటి వైదిక నిఘంటువులు మరి కొన్ని ఉండేవని పండితుల అభిప్రాయం. అయినా నేడు లభించేది యాస్కుడు నిరుక్తవ్యాఖ్యచేసిన పంచాధ్యాయి మాత్రమే.

నిఘంటు నిర్వచనం :

నితరాం నిశ్చయేన శబ్దార్థం ఘటయతి బోధయతీతి నిఘంటుః. 'ఘటీ భాషాయామ్'. - నిశ్చయముగాను లెస్సగాను శబ్దస్వరూపమును అర్థవిశేషమును తెలుపునది నిఘంటువు.

ఐదధ్యాయాలుగా విభక్తమైన వైదికశబ్దకోశంలోని పదాలను నిఘంటువు లని కొందరన్నారట. ఇవి ఎందువల్ల నిఘంటువులో యాస్కాచార్యుడిలా నిర్వచించాడు-

'సమామ్నాయః. సమామ్నాతః. స వ్యాఖ్యాతవ్యః. త మిమం సమామ్నాయం నిఘంటవ ఇత్యాచక్షతే. నిఘంటవః కస్మాత్ ? నిగమా ఇమే భవన్తి. ఛందోభ్యః సమాహృత్య సమామ్నాతా స్తే నిగంతవ ఏవ సంతో నిగమనా న్నిఘంటవ ఉచ్యంతే ఇత్యౌపమన్యవః. అపి వా హననాదేవ స్యుః. సమాహతా భవన్తి. యద్వా నమాహృతా భవన్తి' (నిరుక్తమ్ 1-1)

కోశః కోష ఇవాండకే,
కుడ్మలే చషకే దివ్యేఽర్థచయే యోనిశిమ్బయోః,
జాతికోశేఽసిపిధానే ... ... (హేమచంద్రః)
కోశోఽస్త్రీ కుడ్మలే ఖడ్గపిధానేఽభ్రఘదివ్యయోః (అమర 2-220)
ద్రవ్యేఽపి పరివారేఽపి కృపణేఽపి చ కోశవాక్. (అనేకార్థధ్వనిమంజరీ)
కోశః శిశ్నే జాతిఫలే తథా శబ్దార్థసంగ్రహే (త్రికాండశేషః)
కోశః ప్రత్యాకారః ఖడ్గపిధానం త్సరురృవే న్ముష్టిః. (హలాయుధ 2-473)
కోశోఽస్త్రీ కుడ్మలే దివ్యే ఖాస్తేఽర్థేఽభ్రే గృహే ఽనౌ. (వైజయన్తీ 3-5-15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[1]దీనికి ఆంధ్రవివరణ మిది -

1. (ని-గమ-తు) నిగంతువులు - నిఘంటువులు.

విద్వాంసులకు దుర్గ్రహార్థములైన ఆ యా వైదికపదములకు నిశ్చయముగాను, విపులముగాను అర్థములను విప్పి చెప్పి నిష్కృష్టమైన మంత్రార్థమును తేల్చునవి కావున ఇవి నిగమములు - నిగంతువులు అనబడును. ఈ నిగంతువులే వర్ణాగమ వర్ణవిపర్యయ వర్ణవికార ధాత్వర్థాతిశయ రూపమైన పంచవిధలక్షణము గల నిరుక్తసరణిచే (నిగంతుపదము నందలి గకారస్థానమున ఘకారము, తకారస్థానమున టకారము రాగా) నిఘంటువు లైనవి.

2. (నమ్ . ఆ-హన్ - క్త) నమాహతములు - నిహతములు -నిఘంటువులు .

ఈ సమామ్నాయమునందు పదములు వైదికసమాచపరిపాటిలో పఠింపబడినవి కావున ఇవి సమాహతములు. విశేషార్థమున పఠితము లన్నమాట. ఇట హన ధాతువునకు పఠనార్థము వివక్షితము. (బ్రాహ్మణే ఆహతమ్ = పఠితమ్ ఇత్యాదులందు దీనికి పఠనార్థము ప్రసిద్ధమే). సమాహతపదమున ఉపసర్గ వర్ణవ్యత్యయాదులచే సమ్ అనుదానికి ని ఆనియు, హకారస్థానమున ఘ అనియు, తకారస్థానమున టకారమును రాగా నిఘంటువయినది. అనగా పదనిష్పత్తి ప్రక్రియలో అనేకక్రియలు ప్రసక్తములు కాగా ఏదియో యొక క్రియనే స్వీకరించి పదార్థనిర్ధారణము కావింపబడును - అని దీనిచే తాత్పర్య మేర్పడెను.

3. (నమ్ - ఆ-హృ- క్త) నమాహృతములు - నిహృతములు -నిఘంటువులు :

ఈ సమామ్నాయమునందలి పదములు వేదమునుండి సమాహరింపబడినవి. ఇవి సమాహృతములు. సమాహృతపదమే ఉపసర్గవ్యత్యయ వర్ణవ్యాపత్త్యాదులచే నిఘంటువైనది.

ఒక సందర్భములో ప్రసక్తమైన నిఘంటుపదమునకు నిష్పత్తి చెప్పుటకై మూడు ధాతువులతో భిన్నప్రక్రియలతో, మూడు త్రోవలు త్రొక్కునంతటి సంరంభమేల ? అనగా - ఇది నిఘంటు సాధారణలక్షణమును ధ్వనింపజేయుటకే అనుచున్నారు. ఎట్లన -

---

1. ఆంధ్రశబ్దరత్నాకర అవతారిక. పు 27-29

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైదికలౌకికపదము లన్నియు క్రియలవలననే (ఆఖ్యాతజన్యములు) యేర్పడినవని సిద్ధాంతము. అందుచే వానిని నిర్వచింపవలసి వచ్చినపుడు ఆ యా క్రియలకు కొన్నిచోట్ల నిగమనము, కొన్నియెడల నిహననము. కొన్నిపట్టుల నిహరణము ఆను యీ మూడు పద్ధతులను ఆవలంబించుచు, అతిపరోక్ష - పరోక్ష - ప్రత్యక్షరూపములైన వృత్తులు గల శబ్దముల స్వభావములను పరిశీలించుచు, లోపాగమాది వికారములను గమనించుచు విశిష్టార్థప్రతిపాదనము చేయుట నిఘంటుకృత్యము. ఫలితార్థ మిది - పరినిష్ఠిత పదస్వరూప నిరూపణము, సామాన్య విశేషార్థ ప్రకాశనము, భిన్నాభిన్నార్థచ్ఛాయాప్రతిపాదనము, పర్యాయపద ప్రదర్శనము మొదలగు పెక్కులక్షణములతో సంపన్నములై యుండవలసినవి నిఘంటువులు.

తొలుత ఈ నిఘంటుపదము పైన వివరించినట్లు సమామ్నాతపదములకు పరిమితమైన దయ్యు, పిమ్మట సమామ్నాయమున కంతటికిని వర్తించునట్టిదైనది. అదియే క్రమముగా లౌకిక కోశసామాన్యమునకు పర్యాయమైనది'.

నిఘంటున్వరూపము :

నిఘంటువు వైదికశబ్దకోశ మైనప్పటికి ఇందులో వేదంలోని పదాలన్నీ సేకరింపబడలేదు. ఎన్నుకొన్న కొన్ని వైదికశబ్దాలకు మాత్రమే నిఘంటువు పరిమితమయింది. ఇది ఆయిదధ్యాయాలుగా విభజింపబడింది. ఇందలి నైఘంటుకకాండమనే మొదటి మూడధ్యాయాలలో పర్యాయ శబ్దాలు (Synonyms) పేర్కొనబడ్డాయి. ఉదా -

గౌః, గ్మా, జా, క్ష్మా, క్షా, క్షమా, క్షోణీ, క్షితిః, అవనిః, ఉర్వీ, పృథ్వీ, మహీ, రిపః, అదితిః, ఇలా, నిర్ఋతిః, భూః, భూమిః, పూషా, గాతుః, గోత్రేతి పృథివ్యాః". (1.1)

భ్రాజతే, భ్రాశతే, భ్రాశ్యతి, దీదయతి, శోచతి, మన్దతే, ఛన్దతే, రోచతే, జ్యోతతే, ద్యోతతే, ద్యుమదితి జ్వలతికర్మాణః (1.16)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ను, మఘు, ద్రవత్, ఓషమ్, జీరాః, జూర్ణిః, భూర్తాః, భూఘనాసః, శిభమ్, తృషు, తూయమ్, తూర్ణిః, అజిరమ్, భురణ్యుః, ఋ, అఘు, ప్రాతుః, తూతుజిః, తూతుజానః, తుజ్యమానాసః, ఆజ్రాః, సాచీవిత్, ద్యుగత్, తాజత్ తరణిః, వాతరంహా ఇతి శిప్రస్య. (2-15).

నైగమకాండం అనబడే నాల్గవఅధ్యాయంలో నానార్థకశబ్దాలు (Homonyms) పేర్కొనబడ్డాయి. ఉదా :

జహా, నిధా, శితామ, మేహనా, దమూనాః, మూషః, ఇషిరేణ, కురుతన, జరరే, తితఉ, శిప్రే, మధ్యా, మన్దూ .... ఇత్యాదులు (4-1).

దైవతకాండం అనబడే ఐదవ ఆధ్యాయంలో దేవతానామాలు సంగ్రహించ బడ్డాయి. ఉదా :—

ఆశ్వినౌ, ఉషాః, సూర్యా, వృషాకపాయీ, సరయూః, త్వష్టా, సవితా, భగః, సూర్యః, వూషా, విష్ణుః, విశ్వానరః, వరుణః, కేశీ, కేశినః, వృషాకపిః ... ఇత్యాదులు (5-6).

ఈ విధంగా ఐదధ్యాయాలలోనూ కలిపి మొత్తం 1841 పదాలున్నాయి. ఇందులో కొన్ని పదాలిప్పుడు వైదికసాహిత్యంలో కనుపించటంలేదు. వేదభాగా లెన్నో నష్టమైపోవటమే ఇందుకు కారణం.

వేదంలోని పదసముదాయాన్నంతనూ స్వీకరించకపోయినా. స్వీకృత పదజాలాన్ని ఇలా క్రమబద్ధంగా యిచ్చి నిఘంటువు అనంతర కాలానికి చెందిన కోశప్రపంచానికి మార్గదర్శక మయింది.

నిఘంటుక ర్తృత్వం :

ఈ నిఘంటువు కర్తృత్వం విషయంలో చెప్పతగ్గ ఆధారాలేవీ లేవు. కొందరు విమర్శకులు యాస్కుడే నిఘంటుకర్త అని అభిప్రాయపడితే మరి కొందరు ఈ క్రింది మహాభారతశ్లోకాలు ఆధారంగా కశ్యపప్రజాపతే నిఘంటు కర్త కావచ్చని భావిస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వృషో హి భగవాన్ ధర్మ: ఖ్యాతో లోకేషు భారత,
నిఘంటుకపదాఖ్యానే విద్ధి మాం వృష ముత్తమమ్,
కపి ర్వరాహ: శ్రేష్ఠశ్చ ధర్మశ్చ వృష ఉచ్యతే,
తస్మాత్ వృషాకపిం ప్రాహ కశ్యపో మాం ప్రజాపతి:.

మోక్షపర్వము అ. 342 శ్లో. 86-87

నిఘంటు వ్యాఖ్యానాలు :

నిఘంటుపుకు లభించే వ్యాఖ్యల్లో మొదటిది యాస్క-విరచితమైన నిరుక్తం కాగా రెండవది దేవరాజయజ్వ రచించినది. యాస్కనిరుక్తాన్ని గూర్చి వివరించవలసినది చాలా ఉన్నది కనుక ముందు దేవరాజయజ్వ వ్యాఖ్యను గూర్చి తెలిసికొందాము.

నిఘంటువునకు దేవరాజయజ్వ చాలా విపులమైన భాష్యం రచించాడు. ఇది ఐదధ్యాయాల గ్రంథం. ఇందులో నైఘంటుకకాండకు ఇతని భాష్యం యాస్కనిరుక్తంలో కూడా నిర్వచింపబడని అనేక శబ్దాలకు అర్థాన్ని నిరూపించింది. ఋగ్యజుర్వేదాలలోని బహుక్లిష్టశబ్దాలకు ఈ భాష్యం సుస్పష్టమైన అర్థాన్ని పేర్కొని మంత్రార్థజ్ఞానానికి తోడ్పడుతున్నది. దుర్గాచార్యుల నైఘంటుకకాండ వృత్తికంటె యితని భాష్యం మిక్కిలి సంశయనివారకంగా ఉన్నది.

నిరుక్తం :

వైదికశబ్దాలను వ్యాఖ్యానించటానికి చేయబడ్డ తొలిప్రయత్నంగా నిరుక్తాన్ని పేర్కొనవచ్చు. వేదాంగాలలో ఒకటిగా ప్రసిద్ధమైన దీనిని యాస్కుడు రచించాడు. 'సమామ్నాయ: సమామ్నాత:' అని ప్రారంభించి, 'అథాగమో యాం యాం దేవతాం నిరాహ తస్యా స్తస్యా స్తద్భావ్య మనుభవ త్యనుభవతి' వరకు పన్నెండధ్యాయాలలో నిఘంటువునకు నిరుక్తరచన చేశాడు యాస్కుడు.

నిరుక్త మనే పేరు పంచాధ్యాయి యైన నిఘంటువుకు కూడా వర్తిస్తుం దంటాడు సాయణాచార్యుడు - 'ఏతస్మిన్ గ్రంథే పరనిరపేక్షతయా పదజాత స్యోక్తత్వాత్ తస్య గ్రంథస్య నిరుక్తత్వమ్'. (ఇతర శాస్త్రాల అవసరం లేకుండా స్వతంత్రంగా వైదికపదాలను పేర్కొన్న పంచాధ్యాయి (నిఘంటువు) నిరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్తమే అవుతుంది). ఆలాగే యాస్క-ప్రణీతమైన వ్యాఖ్య కూడా నిరుక్తమే. 'ఏకస్య పదస్య సంభావితా అవయవార్థా స్తత్ర నిశ్శేషేణ ఉచ్యంతే ఇతి నిరుక్తమ్'. (ఒక్కొక్క పదానికి చెప్పడానికి పిల్లలన్ని అవయవార్థాలను నిశ్శేషంగా నిర్వచిస్తుంది కాబట్టి ఇది నిరుక్తము). ఇలా రెంటికీ నిరుక్తసంజ్ఞ సంబద్ధమే అంటా డాయన.[1]

నిరుక్తంలో మొత్తం 14 అధ్యాయా లున్నాయి. ఈ 14 అధ్యాయాల గ్రంథంనుంచి సాయణ, ఉవ్వటాదులు ఉద్ధరణ లిచ్చారు. అయినా యాస్క-కృతం మొదటి 12 అధ్యాయాలు మాత్రమే అనీ, తక్కిన రెండధ్యాయాలూ పరిశిష్టమనీ సాయణాదుల అభిప్రాయం. దుర్గాచార్యుని నిరుక్తవృత్తిమాత్రం ఈ 14 అధ్యాయాలకూ రచించబడింది.

నిరుక్తంలోని 12 అధ్యాయాలలో మొదటి ఆరింటికీ పూర్వషట్క-మనీ, తరువాత ఆరధ్యాయాలకూ ఉత్తరషట్క-మనీ పేరు. పూర్వషట్కంలో మొదటి మూడధ్యాయాలూ నామ- ఆఖ్యాత - ఉపసర్గ - నిపాతాదుల వివరణం కల నైఘంటుకకాండం. ఈ భాగంలో వేదంలోని క్లిష్టశబ్దాలకు పర్యాయపదా లన్నీ ఏకసూత్రంగా పొందుపరచబడి వాని అర్థాలు నిరూపించబడ్డాయి. ఉదా హరణకు పృథివి వాచకశబ్దాలన్నీ గౌ:=గ్మా ఇత్యాదిగా ఒకచోట ఇవ్వబడిన తర్వాత వీనికి నిర్వచనం చేయబడింది. గౌ: = దూరం గతా భవతి. దూర మును పొందినది కావున గౌ:. లేదా 'యచ్చాస్యాం భూతాని గచ్ఛంతి'. ఆధార భూతమైన దీనిపై ప్రాణులు నడుచును కనుక గౌ:=భూమి అని నాలుగైదారధ్యా యాలు నైగమకాండ. ఇందులో అనేకార్థకశబ్దాలున్నాయి. ఉదా :- వృక శ్చంద్రమా భవతి. వివృతజ్యోతిష్కో వా, వికృత జ్యోతిష్కో వా, విక్రాంత జ్యోతిష్కో వా. వృకశబ్దమునకు చంద్రుడు, వివృత జ్యోతిష్కుడు, వికృత జ్యోతిష్కుడు, విక్రాంతజ్యోతిష్కుడు ఇత్యాది నానార్థాలు చూపబడ్డాయి. పూర్వోక్త పర్యాయశబ్దాలకు, నానార్థశబ్దాలకూ కూడా వేదంనుంచి ఉదాహరణలు ఈయబడ్డాయి. ఉత్తరషట్కం దైవతకాండం అంటారు. ఇందులో ఇంద్రుడు- అగ్ని - పరుణుడు మున్నగు శబ్దాలకు వ్యుత్పత్తులు వివరించబడ్డాయి. ఈ మూడు కాండలలోనూ చాలవరకు ఋగ్వేదం నుంచే ఉదాహరణలు ఈయ

1. ఋగ్వేదభాష్యభూమికా పు. 115.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడ్డాయి. ఆయా సందర్భాల్లో ఇతిహాసాలు కూడా కొన్ని ఉదహరింపబడ్డాయి. వేదంలో అస్పష్టంగా ఉండే అనేకవిషయాలు నిరుక్తంవల్ల సుబోధం అవుతాయి.

నిరుక్తశాస్త్రప్రయోజనము :

నిర్వచనం ద్వారా పదాలకు అర్థం వ్యాకరణశాస్త్రం వల్లనే తెలిసికోవచ్చు కదా నిరుక్తమనే వేదాంగం ఎందుకు ? ఈ ప్రశ్నకు యాస్కుడే సమాధానం ఇచ్చాడు —

[8]'నిరుక్తమే లేకుంటే అర్థాలు సరిగా బోధపడవు. అర్థం తెలియనప్పుడు మంత్రాలకు స్వరం తెలియదు. ప్రకృతిప్రత్యయవిభాగం (సంస్కారం) తెలియదు. స్వరసంస్కారాలు నిర్దుష్టంగా బోధపడాలంటే అర్థం తెలియాలి.

కాబట్టి నిరుక్తం స్వతంత్రమైన శాస్త్రం. వేదార్థజ్ఞానానికి అసాధారణమైన ఉపాయం. వ్యాకరణశాస్త్రం స్వరసంస్కారాలను గూర్చి చర్చిస్తుంది. నిరుక్తం అవగతం కాకుంటే వ్యాకరణజ్ఞానం అసంపూర్ణమే అవుతుంది. అర్థాన్ని తెలియజేయటం ద్వారా నిరుక్తం వ్యాకరణశాస్త్రానికి సమగ్రతను సాధిస్తుంది.

లోకంలో ఎలా మనుజుడు స్వార్థాన్ని (తన ప్రయోజనాన్ని) సాధించుకొంటూనే పరార్థాన్ని (పరకార్యాన్ని) కూడా నిర్వహిస్తాడో అలా నిరుక్తశాస్త్రం అర్థనిర్వచనం చేస్తూ వ్యాకరణానికి పరిపూర్తి నిస్తుంది.' ఈ విధంగా అర్థ నిర్వచనాత్మకమైన నిరుక్తం, లక్షణప్రధానమైన వ్యాకరణం విలక్షణమైనవిగా గమనించాలి.

శిక్షద్వారా వర్ణాలు ఎలో ఉచ్చరించాలో తెలిసికోవాలి. వ్యాకరణంద్వారా పదాలు సాధువులో కాదో గమనించాలి. నిరుక్తంద్వారా అర్థం తెలుసుకోవాలి.

నిరుక్తకారులు :

దుర్గాచార్యుని ప్రకారం 14 నిరుక్తగ్రంథాలుండేవి. అయితే యాస్కుడు పేర్కొన్న నిరుక్తకారులు పన్నిద్దరు—ఆగ్రాయణుడు, ఔపమన్యవుడు, ఔదుంబ

---

8. అథాపీదమన్తరేణ మన్త్రే ష్వర్థప్రత్యయో న విద్యతే. అర్థ మప్రతియతో నాత్యన్తం స్వరసంస్కారోద్దేశః. తదిదం విద్యాస్థానం వ్యాకరణస్య కార్త్స్న్యే. స్వార్థసాధకం చ. (ని. 1-ఏ-1ఏ).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాయణుడు, జీర్ణనాభుడు, కాత్థక్యుడు, క్రౌష్టుకి, గార్గ్యుడు, గాలవుడు, తైటకి, వార్ష్యాయణి, శాకపూణి, స్థౌలాష్ఠీవి అనేవారు. యాస్కునితో కలుపుకొంటే పదమ్గురు. 14వ వారెవరో తెలియదు. వీరందరిలో యాస్కుడు శాకపూణిని పలుమార్లు తనగ్రంథంలో పేర్కొన్నాడు. ఈయన అభిప్రాయాలతో విరోధించాడు కొన్నిచోట్ల. నేడు యాస్కనిరుక్తంతప్ప మరే నిరుక్తగ్రంథం లభించదు. ఈ నిరుక్తమే సాయణాదులకు వేదభాష్యవిరచనానికి తోడ్పడింది.

యాస్కుని కాలం :

బృహదారణ్యకంలోనూ, శతపథబ్రాహ్మణంలోనూ గల వంశక్రమ ప్రస్తావంలోని 'ఆసురాయణాచ్చ యాస్కాత్' అని ఉండటాన్నిబట్టి యాస్కుడు ఆసురి మునికి కుమారుడని తెలుస్తున్నది. నిరుక్త గ్రంథాంత మందలి పరిశిష్టం చివర ఉన్న 'పారస్కరాయ నమో యాస్కాయ' అనే వాక్యాన్నిబట్టి ఈయన పారస్కరదేశీయుడని స్పష్టమౌతున్నది. దాదాపు పండితులంతా యాస్కుని పాణినికంటె పూర్వునిగానే అంగీకరిస్తున్నారు. బహుశా ఈయన క్రీ. పూ. 7వ శతాబ్దికి ముందువాడు కావచ్చు.

నిరుక్తం నిరాధారం కాదు :

నిరుక్త వ్యాఖ్యకు బ్రాహ్మణాలే మూలం అనవచ్చు. 'తదాహుతీనా మాహుతిత్వమ్ (ఐ. బ్రా. 1.1.2), యదప్రథయత్ తత్ పృథివ్యాః పృథివీత్వమ్ (తై. బ్రా. 1.1.3-6, 7) ఇత్యాది నిర్వచనాలు మనకు బ్రాహ్మణాలలో కనిపిస్తాయి. యాస్కుడే తన నిర్వచనాలకు బ్రాహ్మణ వాక్యాలను ప్రమాణంగా పేర్కొన్న సందర్భాలూ ఉన్నాయి —

"వరాహో మేఘో భవతి వరాహారః. 'వరమాహార మాహార్షీ' రితి చ బ్రాహ్మణమ్ (నిరు. 5-1.4). 'గాయతో ముఖా దుదపతత్' ఇతి చ బ్రాహ్మణమ్ (నిరు. 7-3-16). గాయత్రీమేవ త్రిపదాం సతీం చతుర్థేన పాదేనానుష్టోభతీ'తి చ బ్రాహ్మణమ్ (నిరు. 7-3-7)". ఇత్యాదులు.

నామపదాలన్నీ ఆఖ్యాత (ధాతు) జన్యాలు కావా ?

నామ - ఆఖ్యాత - ఉపసర్గ - నిపాతలని పదాలు నాలుగు విధాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

पुस्तकालय
xxiv
पुस्तकालय

ఇందులో 'నామపదాలన్నీ ఆఖ్యాతజన్యాలనే శాకటాయనమత్రంతో యాస్కుడు ఏకీభవించగా, అన్ని నామపదాలూ కాదు కొన్ని మాత్రమే ఆఖ్యాతజన్యా లంటాడు గార్గ్యుడు. పాణిని మొదలైన కొందరు వైయాకరణులు గార్గ్యుని మార్గాన్నే అనుసరిస్తారు. వారి అభిప్రాయం ప్రకారం ధాతుజన్యాలు కాని నామపదాలు ఉణాదులు. ఏ నామపదాలకు ఉదాత్తాదిస్వరం, ప్రకృతిప్రత్యయాదిసంస్కారం సంగతమై ఉంటాయో అవే ధాతుజన్యాలని వారి భావం. నామపదాలు మూడు విధాలు 1) ప్రత్యక్షక్రియలు - వీనిలో క్రియ(ధాతువు) స్పష్టంగా కనిపిస్తుంది. ఉదా - కారకః (కృ), హారకః (హృ). 2) పరోక్షక్రియలు - వీనికి క్రియను కల్పించవలసిఉంటుంది. ఉదా - గౌః, అశ్వః, పురుషః, హస్తీ ఇత్యాదులు. 3) అవిద్యమానక్రియలు (క్రియాసంబంధంలేనివి) ఉదా - దిత్థః, దపిత్థః ఇత్యాదులు.

నామపదాలన్నీ ధాతుజన్యాలే అనే వాదంపై గార్గ్యుడు లేవనెత్తిన ఆక్షేపాలిలా ఉన్నాయి.

007382

అన్ని పేర్లూ క్రియలవల్లే వచ్చే పక్షంలో ఒక విశిష్టకార్యం చేసేవారందరికీ ఒకే పేరు రావాలి. మార్గంపైన పరుగెత్తేవాడు 'పరుగెత్తువాడు' (అశ్వః) అని పిలవబడాలి. ఏది కోయబడ్డా అది 'కోయబడేది' (తృణమ్) కావాలి. అంతేకాదు. నామపదాలన్నీ క్రియలనుంచే వ్యుత్పన్నం చేయవలసివస్తే ఒకేవస్తువు ఎన్ని క్రియలతో సంబంధించి ఉంటే అన్ని పేర్లు ఆ వస్తువుకు ఉండవలసివస్తుంది. ఈ విధంగా వెదురు ఎదగటానికి ఆధారంగా పాతే గుంజ(స్థూణ) వెదురును అంటిపెట్టుకొనిఉన్నది కాబట్టి 'సంజని' అనీ, గోతిలో పాతబడింది కాబట్టి 'దరశయా' అనికూడా పిలువబడాలి. ఆలాగే ప్రతిపేరూ వ్యాకరణనియమసంగతమైనదిగా స్పష్టంగా రూపుదిద్దుకోవాలి. 'పురుషః' అనేదానికి బదులు 'పురిశయః' (పట్టణవాసి) అనీ 'అశ్వః'కు బదులు 'అష్టా' (పరుగెత్తునది) అనీ, 'తృణమ్'కు బదులు 'తర్దనమ్' (కోయబడేది) అనీ అనాలి.

ప్రసిద్ధికల నామపదాలకు కూడా శాకటాయనులు ధాతువును వెదకుతారు. ఉదాహరణకు - 'పృథివీ'. ప్రసిద్ధమైన దీనికి 'ప్రథనాత్ పృథివీ' విస్తరింపజేయబడింది కాబట్టి పృథివి అంటారు. ఈ పేరు సహజమైనదని మేముంటాము. అలాకాక ధాతుజన్యమంటే దీన్ని ఎవరు వ్యాపింపజేశారు? అన్నప్రశ్న ఏర్పడుతుంది. వెనువెంటనే (అన్నిటికీ పృథివికదా ఆధారం, దాన్ని విస్తరింపజేసేవాడికి ఆధారం మరొకటి ఏది? అన్నప్రశ్న కూడా వస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాకటాయనులే ఒకే శబ్దాన్ని రెండుముక్కలు చేసి, అర్థం సంగతం కాకపోయినా ఒకొక్కముక్క ఒకొక్కక్రియనుంచి పుట్టినదని నిర్వచించారు. 'సత్యమ్' అనే శబ్దాన్ని 'సత్-య' అని విడగొట్టారు. ఇణ్ ధాతువునకు జీజంత రూపంగా 'య'ను, 'అస్' ధాతు నిష్పన్నంగా 'సత్'నూ నిర్వచించారు.

ఇంకొక ప్రధానమైన దోషం ఉన్నది. వస్తువు పుట్టిన తర్వాతే క్రియ (భావం) ఉత్పన్నమౌతుంది. కాబట్టి వస్తువు భావంకంటె పూర్వవర్తి. మరి పరవర్తియైన భావంతో పూర్వవర్తియైన నామాన్ని నిర్వచించటం సమంజసమా ?

వీనికి యాస్కుడు చాలా హేతుబద్ధమైన సమాధానాలిచ్చాడు - ప్రతి నామపదం క్రియాజన్యమంటే దోషమేమున్నది ? ఆ సంజ్ఞను చెప్పే క్రియల్ని ఊహించి, స్వరసంస్కారాలు కుదిరేవిధంగా సమన్వయించుకోవాలి.(సమన్వయం చేసికోలేకపోతే ఆ తప్పు మాది కాదు. పదానిది అనలే కాదు).ఒకేపని చేసేవారికి ఒకేపేరు ఉండటంలో తప్పేముంది?ఎవరైతే నియతంగా ఒకేపని చేస్తూఉంటారో వారికే ఆపేరు వర్తిస్తుంది. (రూఢమౌతుంది) ఉదాహరణకు, తక్షా, పరివ్రాజకః, జీవనః, భూమిజః ఎప్పుడు కొయ్య చెక్కటం పనిగా కలవానిని వ్రడంగి (తక్షా) అనే అంటాము. ఏదో ఒకసారి ఆ పని చేస్తే అనం కదా. అలాగే సదా ఒక దేశంనుంచి మరోప్రదేశానికి నిత్యం తిరిగే ఆయనను పరివ్రాజకుడు (= సన్న్యాసి) అంటామే కాని ఏదో పనికోసం వెళ్ళి వచ్చేవారిని పిలవము. జీవింపజేసేది కాబట్టి 'జీవనః' అనేపేరుతో చెరుకురసాన్నో ఆకుకూరనో ప్రసిద్ధివల్ల చెబుతాము కాని (జీవనమ్ అని నపుంసకమైతేనే నీరు అర్థం) బ్రతికింపజేసే ప్రతిదీ జీవన మనము కదా. భూమిపైన అందరూ పుట్టినా భూమిజుడని ఒక్క కుజునే అంటున్నామే. కాబట్టి రూఢి లేదా లోకనియమాన్ని మేమెక్కడా ఉల్లంఘించలేదు. స్పష్టంగా క్రియాపదం సూచితమయ్యే నామపదాలూ ఉన్నాయే. ఉదాహరణకు 1) వ్రతతిః - వరణాత్ లేదా తననాత్ వరించటం లేదా వ్యాపించటంచేత. 2) దమూనాః - దమమని ఇంటిపేరు. తన్మనాః స్యాదితి దామ్యతీతి దమూనాః 'దము ఉపశమే'. ఆ దమంగూర్చి ఆలోచించేవాడు. 3) జాట్యః - జడదారి. 3) ఆట్టారః - అటనశీలుడు. (తిరుగుబోతు) 5) జాగరూకః-జాగరణశీలుడు (మేలుకొని ఉండేవాడు) దర్విహోమీ-దర్వి (కొయ్యగరిటె)తో హోమం చేసేవాడు.ఇలా క్రియలు స్పష్టంగా కల నామపదాలు చాలా ఉన్నాయి కదా. అలా ఉంటే తప్పేమి ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంక పృథివీశబ్దం విషయంలో అది స్వయంగానే వ్యాపించి కనిపిస్తోంది కాబట్టి 'పృథుదర్శనయోగాత్ పృథివీ - అంటాము. (ఎవరో వ్యాపింపచేయటానికి ఇక ప్రసక్తే లేదు). ఇంక రెండు క్రియలతో 'సత్యపదాన్ని నిర్వచించటం. ఎవరైనా అసంబద్ధంగా పదనిర్వచనం చేస్తే దోషం కాని చక్కగా సరిపడే రెండుధాతువులు ఆధారంగా పదనిర్వచనం చేస్తే దోషమెలాఅవుతుందిఃఇక్కడ శాకటాయనులు తమ విద్యాప్రకర్షతో సత్యపదాన్ని ద్విధాతుజం చేసినారే కాని మూడులై కాదుకదా. ముందుపుట్టిన సత్వాలకు, పరోత్పన్నభావాలతో పేరు పెట్టటం అసమంజస మంటారా. ఈ పేర్లు చూడండి - 'బిల్వాదఃఃలంబచూడఃఃఅనేవి. భరణాత్ బిల్వమ్. బీజాలను భరిస్తుంది. లేదా కరువు కాటకాలలో తినే వారిని భరిస్తుంది. లేదా భేదనాత్ బిల్వమ్ తినుటకు పగులగొట్టి బడేది కాబట్టి బిల్వము.దాన్ని తినేవాడు బిల్వాదుడు. భక్షణకాలంలో కదా బిల్వఫలాన్ని పగుల గొట్టేది. అంతకుముందే రాలోయే క్రియతో పేరు ఏర్పడలేదా ? 'లంబచూడఃఅంటే వ్రేలాడే బొడవైన జుట్టు కలవాడు. భవిష్యత్ కాలంలో జుట్టు పెరుగుట అనే క్రియతో సంబద్ధమైకదా ఈ పేరు పెట్టబడింది. కాబట్టి యిది ఎంతమాత్రం దోషంకాదు" ఇది యాస్కుని సమాధానం

నిరుక్తశైలి :

నిరుక్తశైలికి దిగ్దర్శనంగా మూడు కాండలనుంచీ మూడుదాహరణలు -

1) నైఘంటుకకాండం నుండి -

అథ ద్యౌఃఃఆవిష్టా జ్యోతిర్భిఃఃపుణ్యకృద్భిశ్చ. నభ ఆదిత్యో భవతి. నేతా రసానామ్. నేతా భాసామ్. జ్యోతిషాం ప్రణయఃఃఅపి వా భన ఏవ స్యాత్ విపరీతఃఃన న భాతీతి వా. ఏతేన ద్యౌ ర్వ్యాఖ్యాతా. (నిరు 2-4).

2) నైగమకాండంనుండి -

పవిత్రం పునాతే ర్మంత్రఃఃపవిత్రముచ్యతే. "యేన దేనాఃఃపవిత్రేణాత్మానం పునతే సదా" - ఇత్యపి నిగమో భవతి.

రశ్మయఃఃపవిత్ర ముచ్యంతే. 'గభస్తిపూతఃఃఇత్యపి నిగమో భవతి. ఆపఃఃపవిత్రముచ్యంతే. 'శతపవిత్రాఃఃస్వధయా మదన్తీ' ర్బహూదకాఃఃఅ

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగ్నిః పవిత్ర ముచ్యతే. వాయుః పవిత్రముచ్యతే. సోమః పవిత్రముచ్యతే. ఇంద్రః పవిత్రముచ్యతే. 'అగ్నిః పవిత్రం స మా పునాతు. వాయుః సోమః సూర్య ఇంద్రః. పవిత్రం తే మాం పునంతు' ఇత్యపి నిగమో భవతి. (నిరు.5-2)

3. దైవతకాండం నుండి -

అథాతోఽనుక్రమిష్యామః. అగ్నిః పృథివీస్థానః. తం ప్రథమం వ్యాఖ్యాస్యామః. అగ్నిః కస్మాత్ ? అగ్రణీర్భవతి. అగ్రం యజ్ఞేషు ప్రణీయతే. అంగం నయతి సన్నమమానః. అక్నోపనో భవతీతి స్థౌలాష్ఠీవిః. న క్నోపయతి న స్నేహయతి. త్రిభ్య ఆఖ్యాతేభ్యో జాయత ఇతి శాకపూణిః. ఇతాత్ - అక్తాద్ద గ్దాద్వా సితాత్. స ఖల్వేతే రకారమాదత్తే. గకార మనక్తేర్వా దహతేర్వా, నీః పరస్తస్యైషా భవతి. "అగ్నిమీళే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజమ్, హోతారం రత్నధాతమమ్". అగ్నిమీళేఽగ్నిం యాచామి ఈళి రధ్యేషణాకర్మా వూజాకర్మా వా. పురోహితో వ్యాఖ్యాతః. యజ్ఞశ్చ. దేవో దానాద్వా- దీపనాద్వా- ద్యోతనాద్వా ద్యుస్థానో భవతీతివా .యో దేవః సా దేవతా. హోతారం హ్వాతారం, జుహోతే ర్హోతే ర్వౌర్ణవాభః, రత్నధాతమం రమణీయానాం ధనానాం దాతృ తమమ్. తస్యైషాఽపరా భవతి.

నిరుక్త వ్యాఖ్యలు :

నిఘంటువుకు నిరుక్తం వివరణాత్మకమైనా, తరువాతికాలంలో నిరుక్తం కూడా దుర్బోధం కాగా దాన్ని వివరించటానికి క్రీస్తుపూర్వంనుంచే భాష్యాలూ, వ్యాఖ్యలూ రచింపబడ్డాయి. అటువంటి వ్యాఖ్య నొకదాన్ని తన మహాభాష్యంలో పతంజలి సూచించాడు. నేడు దుర్గాచార్యవిరచితమైన వృత్తి ఒక్కటే మనకు లభిస్తున్నది. అయన చెప్పినదాననిబట్టి నిరుక్తానికి వార్తికాలు కూడా రచింప బడ్డట్లు తెలుస్తున్నది. ఈనాడు నిరుక్తం మనకు ఆర్థమవుతున్నది అంటే అది దుర్గాచార్యుని వ్యాఖ్య వల్లనే. దుర్గాచార్యుని గూర్చి నేడు మనకేమీ తెలియటం లేదు. ఈ భాష్యవృతి క్రీ. శ. 1522 ప్రాంతంలో దొరికింది కాబట్టి తత్పూర్వు డని మాత్రం చెప్పుకోవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమరకోశానికి పూర్వం నిఘంటువులు :

రుక్తానికి తర్వాతా అమరకోశరచనకు పూర్వమూ కొన్ని నిఘంటువులు ఉండేవని వానిలో నుండి ఆ యా వ్యాఖ్యలలో పేర్కొనబడిన ఉద్ధారణాలవల్ల తెలుస్తోందికాని ఆ గ్రంథాలు లభించటం లేదు. ఆ నిఘంటుకర్తలు 7గురు.

1. వ్యాడి - ఈయన 'ఉత్పలిని' అనే నిఘంటువును రచించాడు. హేమ చంద్రాచార్యుడు తన అభిధాన చింతామణి అనే కోశానికి తానే రచించిన టీకలో ఉత్పలినీ నిఘంటువునుంచి పలు ఉద్ధరణలు ఇచ్చాడు. టీకా సర్వస్వం, రామా శ్రమీ వ్యాఖ్యల్లో వ్యాడిగ్రంథంలోనుంచి ఉద్ధరణలు కనిపిస్తాయి.

2. కాత్యుడు - ఈయన 'నామమాల' అనే నిఘంటువును రచించాడు. ఈ కోశంలో పర్యాయశబ్దాలు, నానార్థకశబ్దాలు కూడా ఉన్నాయి. క్షీరస్వామి వ్యాఖ్యలో కాత్యగ్రంథోద్ధరణలు పలుచోట్ల అగపడతాయి.

3. భాగురి - ఈయన త్రికాండకోశకర్త. ఈయన కూడా మూడు కాండల్లోనే నిఘంటు రచన చేసినాడు. సాయణుడు తన మాధవీయ ధాతు వృత్తిలో భాగురి వర్షాభూశబ్దాన్ని హ్రస్వోకారాంతంగా కూడా సూచించినట్లు పేర్కొన్నాడు "నానార్థార్ణన సంక్షేప" మనే కోశాన్ని రచించిన కేశవస్వామి భాగురిని ప్రస్తావించాడు. ఈయన నిఘంటువు పర్యాయశబ్దకోశం.

4. రత్నకోశ నిఘంటువు - కర్త తెలియదు. 'ఇది లింగభేదాన్ని అనుసరించి పరిచ్ఛేదాలుగా విభజింపబడ్డ పర్యాయశబ్దకోశం' అని టీకాసర్వస్వ కర్త సర్వానందుని వచనం.

5. అమరదత్తుడు - ఇతని కృతి 'మాల' దీనికి పూర్తిపేరు అమరమాల కాగా ప్రసిద్ధి నామైకదేశమైన "మాల"గా వీర్పడిఉండవచ్చు సర్వానందుడు తన టీకాసర్వస్వంలో పలుచోట్ల దీనినుంచి ఉద్ధారాలుఇచ్చాడు. హలాయుధుడు రచించిన అభిరత్నమాలకు ఇదే ఆధారం .ఇది ఒక సమానార్థకకోశం.

6. వాచస్పతి - ఈయన రచించిన కోశం శబ్దార్ణవం, ఇందులో సమానార్థకశబ్దాలు సంకలనం చేయబడ్డాయి. పర్యాయశబ్దాలు విస్తృతంగా పేర్కొన్న నిఘంటువు ఇది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. ధన్వంతరి - ఈయన పేరుతోనే ప్రసిద్ధమైన ధన్వంతరి నిఘంటువు వైద్యశాస్త్రీయమైనది. ధన్వంతరి విక్రమాదిత్యుని ఆస్థానంలో ఉండిన నవ రత్నాలలో ఒకరుగా ప్రసిద్ధికలవాడు. ఇతడుకూడా అమరసింహునికంటె ప్రాచీనుడే అనటానికి రెండాధారాలు ఒకటి ఆతొమ్మిదిమందిని పేర్కొన్న ధన్వంతరి క్షపణకామరసింహ....' ఇత్యాదులలో ధన్వంతరి మొదట పేర్కొనబడటం. రెండవది అమరసింహుడు వనౌషధివర్గకారకు ధన్వంతరికోశంపైనే ఆధారపడినట్లు క్షీరస్వామి పేర్కొనటం.

లౌకిక శబ్దకోశాలు :

మొదట వైదికశబ్దసముదాయపరంగా ప్రయుక్తమైన నిఘంటుశబ్దం తరువాత లౌకికశబ్దకోశాలకు కూడా పర్యాయంగా వ్యవహారంలోకి వచ్చింది. నేడు శబ్దకోశాలు అనుశాసనము (నామలింగానుశాసనము మొ॥), అభిధానము(అభిధానచింతామణి మొ॥), కోశము (అవ్యయకోశము మొ॥), నిఘంటువు (ఏకాక్షర నిఘంటువు మొ॥) అనే పేర్లతో ప్రచారంలో ఉన్నవి. [1] సుప్రసిద్ధ ప్రాచీనాలంకారికుడు వామనుడుమాత్రం తన కావ్యాలంకార సూత్రగ్రంథంలో విద్యలను నిర్దేశిస్తూ అభిధాన - కోశశబ్దాలను కలిపి 'అభిధానకోశము' అని విద్యాస్థానాన్ని పేర్కొని దీనివల్ల (కవి) ఈ పదాని కిది అర్థమని నిశ్చయించుకోవాలి అంటాడు.

నిరుక్తానికి లౌకిక శబ్దకోశాలకూ భేదం :

నిరుక్తానికీ లౌకికకోశాలకూ రెండు ప్రధానభేదా లున్నాయి. నిరుక్తంలో క్రియలు కూడా నిర్వచించబడగా లౌకికసంస్కృత శబ్దకోశాలు నామ- అవ్యయాలకే పరిమితమయ్యాయి. నిరుక్తంలో నిర్వచింపబడ్డ పదాలన్నీ వేర్వేరుగా నిర్దేశింపబడగా, కోశాలలో అవి శ్లోకబద్దాలయ్యాయి.నిఘంటుకారులు వీనికి కంఠస్థం చేసే వీలుకలిగించారు. ఇలా నిఘంటువులకు పద్యరూపాన్నిచ్చి రచించే ప్రక్రియ సంస్కృతంలో తప్ప మరే ప్రపంచభాషలోనూ లేదంటారు విజ్ఞులు. వీనిమార్గంలోనే తరువాతి కాలంలో ప్రాంతీయ భాషాపద్యనిఘంటువులు (ఆంధ్రనామసంగ్రహము, సాంబనిఘంటువు మొ॥) వెలువడ్డాయి. ఈ సంస్కృతశబ్దకోశాల ప్రణాళికలో అకారాది శబ్దక్రమం పాటించబడలేదు. వర్గవిభాగానికే ఇందులో ప్రాధాన్యం

1. శబస్మృత్యభిధానకోశచ్ఛన్దోవిచితి కలాకామశాస్త్రప్రబంధనితి పూర్వావిద్యా। కా.సూ. 1-3-3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈయబడినది. వాచస్పత్యం, శబ్దకల్పద్రుమంవంటి ఆధునిక శబ్దకోశాలుమాత్రం పాశ్చాత్యనిఘంటు పద్ధతిలో అకారాదిక్రమాన్ని పాటించినవి. ధాతువులకుకూడా స్థానాన్ని కల్పించినవి. ఇటీవల ఒకటి రెండు నిఘంటువులు అకారాదిగా శబ్దాలను కోశబద్ధం చేయటం కూడా కనిపిస్తున్నది.

అమరకోశం :

అమరసింహుడు రచించిన నామలింగానుశాసనంకవిపేరుతో అమర కోశంగానే ప్రసిద్ధమయింది. దీనికి 'అమరం' అనికూడా లఘునామం ఉన్నది. "అమరం నెమరువేస్తే కావ్యాలెందుకు కాలరాయనా" 'అష్టాధ్యాయీ జగన్మాతా అమరకోశో జగత్పితా' అనేవీ "అమరం చదవనివానికి నే నమరను"అని సరస్వతీ వచనంగా ఉన్న ప్రచారము అమరకోశపు జనాదరణకు అద్దం పడతాయి. దీని వైశిష్ట్యాన్ని పురస్కరించుకొనే వ్యాఖ్యాత్రచక్రవర్తి మల్లినాథుడు తన వ్యాఖ్యల్లో పలుసందర్భాల్లో అమరకోశంనుండి అనేక ఉద్ధరణ లిచ్చాడు. అమరకోశానం తరం వెలువడ్డ నిఘంటువులు దాదాపు అన్నింటికీ అమరకోశం మార్గదర్శక మయిం దనవచ్చు.

అమరసింహుని కాలము

అమరసింహుని కాలం విషయంలో విమర్శకుల అభిప్రాయాలు ఈప్రకారంగా ఉన్నవి.

1. సాంప్రదాయికుల అభిప్రాయం -

"ధన్వంతరి క్షపణకామరసింహశంకు వేతాలభట్టఘటకర్పర కాలిదాసాః,
ఖ్యాతో వరాహమిహిరో నృపతేః సభాయాం రత్నాని వై వరరుచిర్నవ విక్రమస్య"

ఈ శ్లోకం ప్రకారం అమరసింహుడు విక్రమార్కుని ఆ స్థానంలోని నవ రత్నాలలో ఒకరన్నమాట. చరిత్రలోని విక్రమార్కనామధేయులు పలువురిలో యీయన ఎవరైనదీ తెలియదు. శకకర్తయైన విక్రమార్కుడే యీయన కావలసి వస్తే క్రీ.పూ. ప్రథమశతాబ్దికి చెందినవాడవుతాడు అమరసింహుడు. ఈ శ్లోకం జ్యోతిర్విద్యాభరణంలో కనుపిస్తున్నది.

2. మాక్సుముల్లర్ అభిప్రాయం క్రీ.వె. ఆరవశతాబ్దికి చెందిన గుణరాతుడనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బౌద్ధుడు చైనాభాషలోనికి అమరకోశాన్ని అనువదించటంవల్ల అమరసింహుడు ఆఱవశతాబ్దికి పూర్వవర్తి.

3. Dr. R.G. భండార్కర్ అభిప్రాయం- కాశికావృత్తికి వ్యాఖ్యానం కాశికావివరణపంచిక (న్యాసం)లో అమరకోశంలోని యీ శ్లోకభాగం ఉట్టంకించ బడినది -

"తంత్రం ప్రధానే సిద్ధాంతే (3-3-186)

న్యాసగ్రంథకర్త జినేంద్రబుద్ధి క్రీ.వె. 8వ శతాబ్దికి చెందినవాడు. కాబట్టి అమర కోశం దీనికంటె ప్రాచీనము.

4. Dr. V. రాఘవన్ అభిప్రాయం - అభినవశాకటాయనుడు రచించిన 'శబ్దానుశాసన' గ్రంథానికి వ్యాఖ్య 'అమోఘవృత్తి'లో అమరకోశప్రస్తి ఉన్నది. శబ్దానుశాసనం క్రీ.శ. 814-867 నడుమ రచింపబడింది. కాబట్టి అమరసింహుడు తత్పూర్వుడు.

5. Prof K.G. ఓకాగారి అభిప్రాయం — అమరసింహుడు బౌద్ధుడైనా పాణినీయవ్యాకరణాన్నే అనుసరించి 'సభా రాజామనుష్యపూర్వా' అనే పాణినిసూత్రానికి వివరణగా "శాలార్థాపి పరా రాజా మనుష్యార్థా దరాజకాత్' (అ-3-5-27) అనే శ్లోకార్ధాన్నిచ్చాడు, చంద్రగోమి విరచితమూ పాణినిసూత్రం కంటె సరళమూ, సుగమమూ అయిన 'ఈశ్వరా దరాజ్ఞః సభా" అనే చాంద్ర వ్యాకరణ సూత్రాన్ని ఎరిగి ఉంటే పాణినీయాన్ని అనుసరించేవాడుకాదు. దీన్ని బట్టి, ఇటువంటి మరికొన్ని ఉదాహరణలను బట్టి అమరసింహునికి తరువాతవాడే చంద్రగోమి అని స్పష్టమౌతుంది. కాబట్టి అమరసింహునికాలం 5వ శతాబ్దికి పూర్వమే.

6. కీత్ పండితుని అభిప్రాయం — గుణరాతుడు చైనాభాషలో అమరకోశాన్ని అనువదించటం ఆధారంగా క్రీ.శ. 6వ శతాబ్దికి తర్వాతివాడు అమరసింహుడు కాదనేది నిర్వివాదాంశం. కాబట్టి ఆయన 4వ శతాబ్దికి చెందినవాడంటే అది పొరబాటు కాకపోవచ్చు. అంతకంటె ప్రాచీనత సందేహాస్పదం.

అమరసింహుడు బౌద్ధుడా !

అమరసింహుడు బౌద్ధుడనటానికి ఆధారంగా అమరకోశంలోని 'యస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానదయాసింధోః' ఇత్యాది మంగళాచరణ శ్లోకాన్ని పేర్కొంటున్నారు కొందరు వ్యాఖ్యాతలు, విమర్శకులున్నూ,

1. అమరకోశ ప్రాచీన వ్యాఖ్యాతలలో ఒకరైన క్షీరస్వామి తన అమర శబ్దోద్ఘాటన వ్యాఖ్యలో పై శ్లోకాన్ని బుద్ధపరంగానూ. సముద్రపరంగానూ వ్యాఖ్యానించి చివరకు -

గ్రంథారంభేఽభీప్సిత సిద్ధిహేతుం జిన మనుస్మృత్య... ఇత్యాదివాక్యాన్ని పేర్కొన్నాడు. దీనిని బట్టి క్షీరస్వామి అమరసింహుని బౌద్ధునిగానే నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

2 సర్వానంద విరచిత టీకాసర్వస్వ వ్యాఖ్యయిచ్చిన వివరణంలో .

'బౌద్ధదర్శన విద్వేషిణ ఇహ ప్రవృత్తి ర్న స్యా దతోఽత్ర బుద్ధపదోపాదానం న కృతం కవినా." అనియున్నది. దీనిని బట్టి యీవ్యాఖ్యాత కూడ అమరసింహుడు బౌద్ధుడనే విశ్వసించినట్లు స్పష్టమౌతుంది.బౌద్ధమతాన్ని ద్వేషించేవాడు యీ గ్రంథాన్ని గౌరవించరనే భయంతో బుద్ధుని పేరు లేకుండా కేవలం తత్పరములైన విశేషణాలతోనే మంగళాచరణం చేసినాడని యీ వ్యాఖ్యాత భావించారు.

3. ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నారు షోలాపూర్‌దాస్ రావ్‌జీ సఖారామ్ దోసీ. వారు తాము ప్రకటించిన అమరకోశపు పీఠికలో పలుయుక్తులతో అమరసింహుడు జైనుడని సమర్థించారు. లేఖకప్రమాదాలవల్ల అమరకోశపు శ్లోకాలు కనీసం వంద దొరకటం లేదనీ, 'యస్య జ్ఞాన ... ' ఇత్యాది ప్రథమ శ్లోకానికి ముందీ రెండు శ్లోకాలు ఉండవలసి యున్నవనీ వారి అభిప్రాయం.

"జినస్య లోకత్రయ వందితస్య ప్రక్షాళయేత్ పాదసరోజయుగ్మం,
నఖప్రభాదివ్యసరిత్ప్రవాహైః సంసారపంకం మయి గాఢలగ్నమ్".
నమః శ్రీశక్తినాథాయ కర్మారాతివినాశినే,
పంచమశ్చక్రిణాం యస్తు కామస్తస్మై జినేశినే".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విధంగానే 'సురలోకో...ఇత్యాది శ్లోకానంతరం గ్రంథకర్త మహావీరాది తీర్థంకరులు, జైనసిద్ధాంత సమ్మత దేవీదేవతల పర్యాయాలు ఎనుబదిన్నర శ్లోకాలలో నిబంధించారనీ, ద్వితీయకాండలో కూడా ఇట్టివి 10, 11 శ్లోకాలు ఉండేవనీ, అవన్నీ లేఖకదోషంవల్ల లభించటం లేదనీ పీఠికలో పేర్కొన్నారు. అయితే యిందులో 'జినస్య లోక....ఇత్యాది ప్రథమశ్లోకం వామీభసింహుని 'గద్య చింతామణి' అనే జైనగ్రంథంలోనూ కనిపిస్తున్నది. రెండవశ్లోకం మాత్రం మఱెక్కడా కనిపించటంలేదు.

అమరపద వివృతి వ్యాఖ్యానకర్త లింగయసూరి, అమరపదపారిజాతకర్త మల్లినాథుడు మున్నగు వ్యాఖ్యాతలు 'యస్య జ్ఞాన'శ్లోకవ్యాఖ్యలో మధ్యమార్గాన్ని అవలంబించారు. లింగయసూరి దేవపరంగా విశేషణాలకు అర్థం చెపితే, మల్లినాథుడు-సశైవానాం శివః, వైష్ణవానాం విష్ణుః, జైనానాం జినః, బౌద్ధానాం బుద్ధః ఇతి తత్తదధిదేవతా పూర్వసిందుః" అని సర్వసాధారణంగా వ్యాఖ్యానించారు.

సుధావ్యాఖ్యాకర్త భానుజీదీక్షితుడుమాత్రం అమరసింహుడు జైనుడనే క్షీరస్వామి ఆభిప్రాయాన్ని ఖండిస్తూ -

స్వామీ తు 'జిన మనుస్మృత్య' ఇది స్మరణలక్షణం మంగళమా.హ తన్న. జినవాచకపదస్యాత్రాదర్శనాత్. సామాన్యశబ్దానాం జినలక్షణ విశేషపరత్వేన వ్యాఖ్యానస్య వైదికానా మనుచితత్వాత్, అసురకర్తృకైనత్వే ప్రమాణాభావాచ్చ' అని నిస్సంకోచంగా వెల్లడించాడు.

క్షీరస్వామి 'జిన మనుస్మృత్య' అని జినస్మరణరూపమైన మంగళమే యస్య జ్ఞాన ...."అనే శ్లోకంచేత చెప్పబడిందన్నారు' అది సరికాదు. ఆశ్లోకంలో ఎక్కడా జినుని తెలిపే పదం ప్రయోగించబడలేదు. వైదికుడైనవాడు సామాన్య వాచకశబ్దానికి జినపరమైన విశేషార్థం చెప్పుతూ వ్యాఖ్యానించటం ఉచితంకాదు. అమరసింహుడు జైనుడని నిర్ధారణ చేయటానికి ప్రమాణమేమీ లేదు కనుక'', అనిపై వ్యాఖ్య వావం;

ప్రొఫెసర్ A.A. రామానాధన్‌గారు తమ అమరకోశపీఠికలో పై విషయాన్ని ప్రసావిస్తూ అమరసింహుడు బౌద్ధుడు కావలసివస్తే వైదికవిషయాలకు సంబంధించిన సువిశదమైన జ్ఞానం ఆయనకు ఉండేదికాదని పేర్కొంటూ, అమరసింహుని వైదిక పరిభాషా పారీణతకు నిదర్శనంగా అమరకోశంలోని యీ క్రిందిభాగాలు పేర్కొన్నారు -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. యూపాగ్రం తర్మ. ప్రణీతః సంస్కృతోఽనలః, సమూహ్యాః పరిచర్యా పచయావగ్నౌ ప్రయోగిణః (2-7-29)

2. పర్యేషణా పరిష్టిశ్చ .... నని స్వధ్యేషణా. (2-7-32)

3. పాశే బ్రహ్మాంజలిః .... (2- 7-39)

4. స్వాధ్యాయః స్యాజ్జపః సుత్యాభిషవః సవనం చ సా సర్వైనసా మపధ్వంసి జప్యం త్రిష్వఘమర్షణమ్. (2- 7-47)

5. అంగుల్యగ్రే తీర్థం దైవం స్వల్పాంగుల్యో ర్మూలే కాయమ్(2-7-50)

6. ద్రువోపభృ జ్జుహూ ర్నా తు స్రువో భేదాః స్రుచః స్త్రియః,
ఉపాకృతః పశురసౌ యోఽభిమంత్ర్య క్రతౌ హతః
పరంపరాకం శసనం ప్రోక్షణం చ వధార్థకమ్. (2. 7-25,26)

వైదికకర్మలకు సంబంధించిన సూక్ష్మ విషయం కూడ చక్కగా తెలిసిన అమరసింహుడు హిందువే అయి ఉండాలి. అయితే అమరకోశ రచనా కాలానికి ఆయన బౌద్ధుడుగా మారి యుండవచ్చు.

బౌద్ధుడైన గుణరాతుడు అమరకోశాన్ని చీనాభాషలోనికి అనువదించటం కూడా అమరసింహుడు బుద్ధమతానుయాయి అని విశ్వసించేందుకు అవకాశాన్ని కల్పించినది.

అమరకోశ విభాగ పద్ధతి

అమరకోశంలో సంకలితం చేయబడ్డ సంస్కృత శబ్దాలు మూడు కాండలుగా విభజింపబడ్డాయి. ఇందులో ప్రథమకాండంలో స్వర్గ, వ్యోమ' దిక్, కాల ధీ, వాక్, శబ్దాది, నాట్య, పాతాళ, భోగి, నరక, వారి వర్గలని మొత్తం 12 వర్గలున్నాయి. ద్వితీయ కాండంలో పృథ్వీ, పుర, శైల, వనౌషధి, సింహాది, మనుష్య, బ్రహ్మ, క్షత్రియ, వైశ్య శూద్ర వర్గలనే పది వర్గలున్నాయి, తృతీయ కాండంలో విశేష్యనిఘ్న, సంకీర్ణ. నానార్థ, అవ్యయ, లింగాదిసంగ్రహవర్గలనే 5 వర్గ లున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమరకోశాన్ని కాండలుగా విభజించటానికి నిఘంటునే మార్గదర్శక మయింది. కాండ విభాగం నిఘంటువుల కంటె పూర్వమే ఉన్నట్టు కనిపిస్తుంది. తైత్తిరీయ సంహిత మున్నగు వైదికగ్రంథాలలో అధ్యాయాలు కాండలుగానే విభజింపబడి ఉన్నాయి.

ప్రతి కాండా వర్గలుగా విభజింపబడింది ఆ వర్గలు కూడా ఒక క్రమాన్ని అనుసరించి పొందుపరచబడ్డాయి. రెండు మూడు వర్గలకు సంబంధించిన శబ్దాల విషయంలో ప్రాధాన్యాన్ని బట్టి స్థానం నిర్ణయించబడింది.

అమరకోశ రచనా సంవిధానం :

అమరసింహుడు తన నిఘంటు నిర్మాణానికి ప్రాచీన నిఘంటువులూ, వ్యాకరణాది శాస్త్ర గ్రంథాలు క్షుణ్ణంగా పరిశీలించాడు. ప్రాచీన నిఘంటువులలో కొన్ని (ఉత్పలిన్యాదులు) అని విస్తృతా లవటం వల్లా,కొన్ని (నామమాలాదులు) లింగనిర్దేశం చేయబడక పోవటం వల్లా వానిప్రయోజనం సంకుచితమైనట్లు గమ నించాడాయన. తన గ్రంథం సంక్షిప్తంగా ఉంటూనే సమగ్రంగా, లింగబోధ కంగా కూడా ఉండే విధంగా వర్గవిభాగంతో మూడు కాండలుగా నిఘంటు వును రచించారు.

లింగ నిర్ణయం :

2. సుమేరుః ఉ. పుం. సుష్ఠు మినోతీతి. మేరు శబ్దమునకు గల యర్థమే సుమేరుశబ్దమునకు నూహ్యము. (గు).

3. హేమాద్రిః ఇ. పుం. హేమమయోఽద్రిః. బంగారు కొండ (గు).

హేమ్నోఽద్రిః (క్షీ).

4. రత్నసానుః ఉ. పుం. రత్నమయా స్సానవో యస్య సః. రత్నమయము లైన చటియలు గలది. (గు).

రత్నాని సానా వస్య. చరియలందు రత్నములు కలవాడు (రా).

5. సురాలయః అ. పుం. సురాణా మాలయః. సురలకు స్థానము (గు).

ఈ ఏ మేరుపర్వతము పేర్లు.

పంచైతే దేవతరవో మన్దారః పారిజాతకః,
సన్తానః కల్పవృక్షశ్చ పుంసి వా హరిచన్దనమ్. 50

1. మన్దారః అ. పుం. మదంతి మోదంతే అనేనేతి. దీనిచేత సంతోషింతురు. 'మది స్తుతి మోదమద స్వప్న కాంతి గతిషు'. మంద్యతే స్తూయత ఇతి వా. స్తోత్రము చేయబడునది (గు).

మందా అరా ధారా అస్య సరశత్వాత్. మృదువైనది కనుక మందమగు అంచులు కలది (క్షీ).

2. పారిజాతకః అ. పుం. పారోఽస్యాస్తీతి పారీ. పార ముదక మస్మి న్నస్తీతి వా పారీ సముద్రః. తతో జాతః పారిజాతః. స ఏవ పారిజాతకః. సముద్రము వలన పుట్టినది (గు).

3. సన్తానః అ. పుం. సమ్యక్ తనోతి వాంఛిత మితి సంతానః. లెస్సగా అభీష్టము నిచ్చునట్టిది. 'తను విస్తారే' (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంతన్యన్తేఽస్మిన్ పుష్పాణి. దీనియందు చక్కగా పూలు విస్తరింప జేయబడును (క్షీ).

4. కల్పవృక్షః అ. పుం. కల్పయతి వాంఛిత మితి కల్పః. స చాసౌ వృక్షశ్చ కల్పవృక్షః. వాంఛితఫలములను కల్పించు వృక్షము. క్ఌప క్ఌప్తౌ (గు) క్ఌపి సామర్థ్యే (వి).

కల్పః సంకల్పితోఽర్థః తస్య వృక్షః. కల్ప మనగా సంకల్పించిన విషయము. దానిని కలిగించు వృక్షము (రా).

5. హరిచన్దనమ్ అ. ష్ణ. హరి మింద్రం చందయతి ఆహ్లాదయతి. ఇంద్రుని సంతోషింపజేయునట్టిది. 'చది ఆహ్లాదే'. ఈశబ్దము పుంలింగమందును కలదు (గు).

చందయతీతి చన్దనః. హరే శ్చన్దనః (రా).

ఈ 5 దేవవృక్షముల పేర్లు.

సనత్కుమారో వైధాత్రః

1. సనత్కుమారః అ. పుం. సనత్ సనాతనో బ్రహ్మా. తస్య కుమారః బ్రహ్మకు కుమారుడు. సనత్ నిత్యం కుమారావస్థత్వా ద్వా. ఎల్లప్పుడు కుమారావస్థయం దుండువాడు (గు).

2. వైధాత్రః అ. పుం. విధాతు రపత్యమ్. విధాత కుమారుడు (గు).

వైద్యసంహితాప్రణేతృత్వా దత్రోక్తః. వైద్యసంహితను రచించినవాడగుటచే నిట చెప్పబడినాడు (క్షీ).

ఈ 2ను బ్రహ్మతనయుని పేర్లు.

స్వర్వైద్యా వశ్వినీసుతౌ

నాసత్యా వశ్వినౌ దస్రా వాశ్వినేయౌ చ తావుభౌ. 51

1. స్వర్వైద్యౌ అ. పుం. స్వఃస్వర్గే వైద్యౌ. స్వర్గమం దుండు వైద్యులు(గు).

2. అశ్వినీసుతౌ అ. పుం. అశ్వరూపధారిణ్యాః సూర్యపత్న్యాః సంజ్ఞాయాః సుతౌ. అశ్వరూపమును ధరించిన సంజ్ఞ యను పేరుగల సూర్యుని భార్యకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుతులు. సూర్యుని భార్యయగు సంజ్ఞాదేవి అశ్వరూపధారిణియై వీరిని కనెనని కథ కలదు. (గు).

3. నాసత్యౌ అ. పుం. న విద్యతే అసత్యం యయో స్తౌ. అసత్యము లేనివారు (గు).

న అసత్యౌ అసాదూ, దుష్టులు కానివారు (క్షీ). న సత్యం యయో స్తౌ అసత్యౌ. సత్యము లేనివా రసత్యులు. అసత్యులు కానివారు (రా). న అసత్యౌ.

4. అశ్వినౌ న్. పుం. అశ్విన్యాం జాతౌ అశ్వినౌ. అశ్వరూపము కల సంజ్ఞా దేవియందు పుట్టినవారు. అశ్వినీనక్షత్రే జాతౌ. అశ్వినీనక్షత్రమందు పుట్టిన వారు. ప్రశస్తౌ అశ్వా అనయోః సంతీతి అశ్వినౌ. సదా అశ్వారూఢత్వాత్, ఎల్ల వ్పుడు అశ్వారోహణము చేయువారు కనుక మంచి గుఱ్ఱములు కలవారు. (గు).

అశ్వోఽస్తి జనకత్వేన యయోః. వీరికి జనకుడుగా అశ్వము కలదు కాన అశ్వినులు (రా).

5. దస్రౌ అ. పుం. దస్యతః క్షపయతః రోగా నితి. రోగములను క్షయింప జేయువారు 'దసు ఉపక్షయే' (గు).

6. అశ్వినేయౌ అ. పుం. అశ్విన్యాః అపత్యే. అశ్వినీదేవి కొడుకులు (గు).

ఈ 6 అశ్వినీదేవతల పేర్లు. వీరిద్దరు కవలు.

స్త్రియాం బహు ష్వప్సరసః స్వర్వేశ్యా ఉర్వశీముఖాః
[ఉర్వశీ మేనకా రమ్భా ఘృతాచీ చ తిలోత్తమా
సుకేశీ మఞ్జు ఘోషాద్యాః కథ్యన్తేఽప్సరసో బుధైః.]

1. అప్సరసః న. స్త్రీ. అద్భ్యః సరన్తీతి. 'సృ గతౌ'. జలమందు పుట్టినవారు. ఆపసారయంతి స్థాలయంతి ధైర్యాత్ సర్వాన్. అందరిని ధైర్యము వలన స్థలిం పజేయువారు. ఆప్యంతే ప్రాప్యంతే పుణ్యకృద్భి రితి వా. పుణ్యము చేసిన వారిచే పొందబడువారు. స్త్రియాం = స్త్రీలింగమందు, బహుషు = బహువచనమందే ఈ శబ్దమునకు ప్రయోగ నియమము (గు).

అప్సరా ఇతి దర్శనాత్ ప్రాయికం బహుత్వమ్. అప్సరాః అని ఏక వచనాంతముగ కనుపించుచుండుటచే బహుత్వము ప్రాయికము (క్షీ).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. స్వర్వేశ్యాః ఆ. స్త్రీ. స్వః స్వర్గే వేశ్యాః. నర్తనం దుండెడు వేశ్యలు (గు).

3. ఉర్వశీ పా. ఊర్వశీ ఈ. స్త్రీ. ఉరు అధికం వష్టి ప్రకాశతే. 'వశ కాంతౌ' మిక్కిలి ప్రకాశించునది. నారాయణస్య ఊరౌ ఉషితా విష్ణువు తొడలయం దున్నది. నారాయణస్య ఊర్వో ర్భవత్వాద్వా. విష్ణువు తొడలయందు పుట్టినది. సా ముఖం ఆదిః యాసాం తాః రంభా తిలోత్తమాదయః. ఆమె మొదలుగా గల దేవవేశ్యలు (గు).

ఊరూన్ మహతోఽశ్నుతే వ్యాప్నోతి వశీకరోతీతి యావత్. పెద్ద తొడలు కలిగినది. ఉరు అశ్నాతీతి వా. గొప్ప ఆహారమును భుజించునది. (రా).

ఈ 2 ఊర్వశి మొ॥ అచ్చరల పేరు.

హాహా హూహూ ప్రభృత్యాద్యా గన్ధర్వా స్త్రిదివౌకసామ్. 52

1. హాహా ఆ. పుం. హాహా హూహూ ఇత్యాలాపానుకారా న్నామద్వయమ్. ఏకనామేతి కేచిత్. అవ్యయమితి శ్రీభోజరాజాః. హాహా హూహూ అని పలు కుటను అనుకరించుటచే రెండు పేర్లు ఏర్పడినవి. ఒకే పేరని కొందరు. అవ్యయమని శ్రీ భోజరాజు. గానకాలే హా ఇతి శబ్దం జహాతి బహి ర్నిస్సారయతి ఉచ్చారయతీతి యావత్. 'ఓహాక్ త్యాగే'. గానము చేయునప్పుడు హా యను శబ్దమును పలికెడువాడు (గు).

హాహాశబ్దో ధాతుజో న భవతీతి కేచిత్ వ్యాచక్రిరే. తజ్జల్పిత మజ్ఞాన విజృంభిత మేవ. 'హేతి నిన్దితం ధ్వనిం జహాతీతి హాహా' ఇత్యమరభాష్యకారాః ప్రతిజానతే. హాహా శబ్దము ధాతునిష్పన్నము కాదని కొంద రనిరి. అది వారి యజ్ఞానవిలసితము. నిందితమగు ధ్వనిని విడచువాడు అని అమరభాష్యకార వచనము (పా).

2. హూహూ ఊ. పుం. హూ ఇది హ్వాయతీతి. 'హేఙ్ స్పర్ధాయామ్' హూ యని పాడెడివాడు (గు).

ఏవమాద్యాః త్రిదివౌకసాం దేవానాం గంధర్వాః ఇత్యుచ్యంతే. వీరు మొదలగువారు దేవగంధర్వులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గన్ధర్వాః అ. పుం. గానం ధర్మః యేషాం తే. 'అర్వ పర్వ శర్వ గతౌ'. గానమే ధర్మముగా కలవారు గంధర్వులు.

గానం ధారయంతీతి గానపరా గంధర్వాః. గానము ధరించువారు (వి). గంధం సౌరభ మర్వంతి. 'అర్వ గతౌ'. సౌరభము కలవారు (రా).

ఈ 1 దేవగాయకులకు పేరు.

అగ్నిర్వైశ్వానరో వహ్ని ర్వీతిహోత్రో ధనఞ్జయః,
కృపీటయోని ర్జ్వలనో జాతవేదా స్తనూనపాత్. 53
బర్హి ర్ముష్మా కృష్ణవర్త్మా శోచిష్కే-శ ఉషర్బుధః,
ఆశ్రయాశో బృహద్భానుః కృశానుః పావకోఽనలః. 54
లోహితాశ్వో వాయుసఖ శ్శిఖావా నాశుశుక్షణిః,
హిరణ్యరేతా హుతభు గ్దహనో హవ్యవాహనః. 55
సప్తార్చి ర్ధమునా భ్రుక్ర శ్శిత్రభాను ర్విభావసుః,
శుచి రప్పిత్తమ్.

1. అగ్నిః ఇ. పుం. అగతి కుటిలం ఊర్ధ్వం వా గచ్ఛతీతి. 'అగ కుటిలాయాం గతౌ'. ఊర్ధ్వముగా నైనను, కుటిలముగా నైనను జ్వలించువాడు (గు).

అంగ త్యూర్ధ్వం యాతి. పైకి పోవువాడు (షీ). 'అగి ఊర్ధ్వగమనే' (వి). అంగతి. 'అగి గతౌ' (రా).

2. వైశ్వానరః అ. పుం. విశ్వానరస్య ఋషే రపత్యమ్. విశ్వానరు డను ఋషికి కొడుకు (గు).

3. వహ్నిః ఇ. పుం. వహతి ప్రాపయతి హవ్యమ్. 'వహ ప్రాపణే'. హవ్యమును దేవతలకు చేర్చువాడు.

4. వీతిహోత్రః అ. పుం. వీతిః అశనం హోత్రం హవిః యస్య సః. వీతి యనగా అశనము. హోత్ర మనగా హవిస్సు. ఆ యశనమే హవిస్సుగా కలవాడు. హోత్రస్య హవిషో వీతి రశ్వ ఇవ వహనా ద్వా. హవిస్సును గుర్రమువలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోసికొనిపోయి దేవతల కిచ్చువాడు. పీతయః అశ్వాః హోత్రం హవ్య మశ్వ మేధే యస్య సః. అశ్వమేధమునందు గుర్రములు హవిస్సుగా కలవాడు (గు).

పీతిః అమరాణా మశనం హోత్రం హోమసాధనం తదస్యాస్తీతి పీతి హోత్రః. (వి) పీతిః భక్ష్యం పురోడాశాదిః హూయతేఽస్మిన్. 'హు దానాద నయోః'. పీతి రశ్వః హోత్రం హవన మస్యేతి వా. గుర్రము వాహనముగా కలవాడు (రా).

5. ధనఞ్జయః అ. పుం. ధనం జయతీతి. 'జి జయే' ధనమును జయించు వాడు (గు).

6. కృపీటయోనిః ఇ. పుం. కృపీట ముదకం యోనిః కారణం యస్య సః. కృపీట మనగా ఉదకము. అది కారణముగా కలవాడు. కృపీట స్యాంభసో యోనిః. ఉదకమున కుత్పత్తిస్థానము (గు).

కృపీట స్యాంభనో యోనిః భూమజత్వాత్ మేఘానామ్. 'అద్భ్యోఽగ్ని ర్బ్రహ్మణః క్షత్ర మశ్మనో లోహ ముత్థితమ్' ఇతి మనుః (షీ).

7. జ్వలనః అ. పుం. జ్వలతీతి. 'జ్వల దీప్తౌ' జ్వలించువాడు (గు).

8. జాతవేదాః స్. పుం. జాతాః వేదాః యస్మా త్సః. ఇతనివలన వేదములు పుట్టినవి. జాతే జాతే విద్యత ఇతి వా. 'విద సత్తాయామ్'. పుట్టిన దేహమునం దెల్ల నుండువాడు. జాతం శుభాశుభం వేత్తీతి వా. 'విద జ్ఞానే'. పుట్టిన శుభాశుభ ముల నెరుగువాడు. వేదో హిరణ్య మస్మా జ్జాత ఇతి వా. హిరణ్యము దీనివలన పుట్టినది (గు).

విద్యతే లభ్యతే ఇతి వేదః. 'విద్ఌ లాభే'. జాతం వేదో ధనం యస్మాత్. ఎవనివలన ధనము పుట్టినదో అతడు (రా).

9. తనూనపాత్ క్త్ర. పుం. తనూం న పాతయతి ధారయతీతి. 'పత్ఌ గతౌ'. శరీరమును నిలుపువాడు. ఇంధనం వినా స్వతనుం న పాతీతి వా. 'పా రక్షణే'. ఇంధనము లేక తన్ను రక్షించుకొన జాలనివాడు (గు).

10. బర్హిః స్. పుం. బృంహతి వర్ధతే ఆజ్యాదినేతి. 'బృహి వృద్ధౌ'. ఆజ్యాదుల చేత వృద్ధి పొందువాడు (గు).

బర్హతి వర్ధతే (షీ).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. శుష్మా న్. పుం. శోషయతి జలమ్. 'శుష శోషణే'. ఉదకమును శోషింపజేయువాడు (గు).

శుష్యం త్యనేన. ఇతనిచే శోషింతురు (క్షీ.) శుష్యతి జలమ్. శుషేః అంతర్భావితణ్యర్థాత్ కిత్ (రా).

బర్హిశ్శుష్మా న్. పుం. బర్హిషో దర్భాః శుష్మ బల మస్యేతి బర్హిశ్శుష్మే త్యేకం వా పదమ్. దర్భలు బలముగా కలవాడు (గు). (ఇది ఏకపదమైనచో వ్యుత్పత్తి.)

బర్హాః దర్భాః శుష్మ బల మస్యేతి. దర్భలు నెలవై నవాడు (వి).

12. కృష్ణవర్త్మా న్. పుం. కృష్ణం వర్త్మ మార్గో యస్య సః. నల్లని జాడ కలవాడు (గు).

కృష్ణో ధూమో వర్త్మాన్య. నల్లని పొగ మార్గముగ కలవాడు (క్షీ).

13. శోచిష్కేశః అ. పుం. శోచింషి జ్వాలాః కేశాః యస్య సః. శోచిస్సు లనగా జ్వాలలు. అవి కేశములుగా కలవాడు (గు).

14. ఉషర్బుధః అ. పుం. ఉషసి ప్రభాతే బుధ్యతే జ్వలతీతి. "బుధ అవగమనే". ప్రభాతకాలమందు జ్వలించువాడు. (గు).

ఉషసి సంధ్యాయాం బుధ్యతే ప్రకాశతే (రా).

15. ఆశ్రయాశః అ. పుం. ఆశ్రయ మశ్నాతీతి. 'అశ భోజనే'. ఆశ్రయమునే భుజించువాడు. "ఆశ్రయాశి" ఇతి వా పాఠః (గు).

ఆశేతేఽత్రే త్యాశ్రయ మాధార మశ్నాతీతి. ఇందు నిదురింతురు కాన ఆశ్రయము అనగా ఆధారము. దానినే తినువాడు (క్షీ). ఆశయాశ ఇతి పాఠాంతరమ్. ఆశేరతేఽత్రే త్యాశయః. త మశ్నాతి. (రా).

16. బృహద్భానుః ఉ. పుం. బృహంతః భానవో యస్య సః. అధికములైన కిరణములు కలవాడు (గు).

17. కృశానుః ఉ. పుం. కృశ్యతి తనూకరోతి స్వసంబద్ధ మితి. "కృశ తనూకరణే". తన్నంటినదానిని కృశింపజేయువాడు. కృశోఽవ్యతివర్ధతే. కృశు డైనను వృద్ధిపొందువాడు (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృశ్యతి తనూ: స్వమాంద్యాత్. తన మాంద్యమువలన శరీరములను కృశింపజేయును. 'కృశ తనూకరణే'. కృశేన మంథకాష్ఠేన ఉత్పన్న ఇతి వా. కృశ మనగా కవ్వము. దానిచే పుట్టినవాడు. కృశోఽప్యనితి వర్ధతే. కృశుడైనను వృద్ధినొందును (వి).

18. పావకః అ. పుం. పునాతీతి. 'పూఙ్ పవనే'. పవిత్రము చేయువాడు (గు).

19. అనలః అ. పుం. అనంతి జీవం త్యనేన లోకాః ఇతి. 'అన ప్రాణనే'. ఇతనిచేత లోకములు జీవింపుచున్నవి. కాష్ఠాదిభి రలం పర్యాప్తి ర్నా స్త్యస్యేతి వా. కాష్ఠాదులచేత చాలు ననుట లేనివాడు (గు).

20. లోహితాశ్వః అ. పుం. లోహితవర్ణాః అశ్వాః యస్య సః. ఎఱ్ఱని గుఱ్ఱములు కలవాడు (పా. రోహితో మృగః ఏవ అశ్వో యస్య సః రోహితాశ్వః. రోహితమృగము వాహనముగా కలవాడు) (గు).

21. వాయుసఖః అ. పుం. వాయోః సఖా. వాయువునకు సఖుడు. వాయు స్సఖా యస్యేతి వాయుసఖా ఇతి పాఠః. వాయువు మిత్రుడుగా కలవాడు. (గు).

22. శిఖావాన్ త్. పుం. శిఖాః జ్వాలాః అస్య సంతీతి జ్వాలలు కలవాడు(గు).

23. ఆశుశుక్షణిః ఇ. పుం. ఆసమంతాత్ శోషయితు మిచ్ఛతీతి. అంతట శోషింపజేయ నిచ్ఛ గలవాడు. ఆశు శోషయితు మిచ్ఛతీతి. త్వరగా శోషింప జేయ నిచ్ఛయించువాడు. (గు).

ఆశోష్టు మిచ్ఛుత్వాత్. (క్షీ). ఆశు శీఘ్రం, ఆశుం వ్రీహిం వా శు క్షణోతి. 'క్షణు హింసాయామ్'. శు ఇతి పూజార్థ మవ్యయమ్. శీఘ్రముగ శోషింపజేయు వాడు లేదా ధాన్యమును శోషింపజేయువాడు. (రా).

24. హిరణ్యరేతాః న్. పుం. హిరణ్యం రేతో యస్య సః. హిరణ్యమే రేతస్సుగా కలవాడు. (గు).

25. హుతభుక్ జ్. పుం. హుతం భుంక్తే. 'భుజ పాలనాభ్యవహారయోః' హుతమును భుజించువాడు (గు).

26. దహనః అ. పుం. దహతీతి. 'దహ భస్మీకరణే'. దహించువాడు (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

27. హవ్యవాహనః అ. పుం. హవ్యం వహతీతి. 'వహ ప్రాపణే'. హవిస్సును వహించువాడు. హవ్యే హవ్యవిషయే వాహతే వా. 'వాహ్ప్ర యత్నే'. హవ్య విషయమై ప్రయత్నము చేయువాడు (గు).

హవ్యం వాహయతి దేవా న్నయతి (క్షీ).

28. నప్తార్చిః న్. పుం. నప్త ఆర్చింషి కాళీ, కరాళీ, మనోజవా, ధూమ్రవర్ణా, స్ఫులింగినీ, విశ్వరుచీతి సప్తానామగ్నీనాం జిహ్వారూపాణి జ్వాలాః యస్య సః. జిహ్వారూపము లైన కాళి. కరాళి, మొదలైన యేడు జ్వాలలు కలవాడు (గు).

29. దమునాః న్. పుం. దామ్యతి గ్లాపయతీతి. 'దము గ్లానౌ' గ్లానిని పొందించువాడు (గు).

దామ్యతి శామ్యతి వినయ త్యన్నమ్.(ఁ) దమూనా ఇత్యేకే (క్షీ).

30. శుక్రః అ. పుం. శోచయతీతి. 'శుచ శోకే'. శోకింపజేయువాడు. శుక్రం తేజః అస్యాస్తీతి వా. శుక్రమనగా తేజస్సు. అది కలవాడు. శుచం రాతీతి వా. 'రా దానే'. శత్రువులకు దుఃఖము నిచ్చువాడు. శుక్రం రుద్రరేతోఽస్మిన్నితి వా. రుద్రరేతస్సు ఇతనియందు కలదు (గు).

శుక్లవర్ణత్వాత్. తెల్లని వర్ణము కలవాడు (రా).

31. చిత్రభానుః ఉ. పుం. చిత్రాఃభానవో యస్య సః. అనేకవిధకాంతులుగల జిహ్వారూపములైన కిరణములు కలవాడు (గు).

32. విభావసుః ఉ. పుం. విభా ప్రభా వసు ధనం యస్య సః. కాంతి ధనముగా కలవాడు (గు).

33. శుచిః ఇ. పుం. శోచయతీతి. 'శుచ శోచనే' దుఃఖింపజేయువాడు (గు). శుచిత్వాత్ శుచిః. శుచియైనవాడు (గు).

శుచిం పవిత్రం కరోతి శుచయతి. శుచయతీతి శుచిః. పవిత్రము చేయు వాడు (రా).

34. అప్పిత్తమ్ అ. న. ఆపాం జలస్య దాహకత్వాత్ పిత్తమివ అప్పిత్తమ్. జలమును పిత్తమువలె శోషింపజేయువాడు (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపాం పిత్తం సారం ధూమయోనిత్వాత్ అప్పిత్తమ్. జలములయొక్క సారము (క్షీ).

ఈ 34 అగ్ని పేర్లు.

ఔర్వస్తు బాడబో బడబానలః. 56

1. ఔర్వః అ. పుం. ఉర్వస్య ఋషే రపత్యమ్. ఉర్వు డను మునికి కొడుకు. ఉర్వతీ త్యౌర్వః. 'ఉర్వీ తుర్వీ ధుర్వీ హింసాయామ్'. హింసించునది (గు).

ఉర్వస్యాపత్యమ్ ఔర్వః. వరుణభయాత్ మాత్రా ఊర్వో ర్గోపితత్వా దిత్యేకే. వరుణునివలని భయముచే తల్లిచే తొడలయందు దాచబడుట వలన ఔర్వుడని కొందరు (క్షీ).

2. బాడబః అ. పుం. బడబాయాం భవః. బడబ యనగా ఆడు గుర్రము. దాని ముఖమం దుండునది (గు).

వాడవోఽశ్వముఖత్వాత్. అశ్వముఖము కలది కాన బాడబము (క్షీ).

3. బడబానలః అ. పుం. బడబాయాం భవః బడబానలశ్చ (గు).

బడబాయా మనలః. ఆడుగుర్రమందలి అగ్ని (వి). బడబాయాః అనలః. ఆధారాధేయభావ ఏవ సంబంధత్వేన షష్ఠ్యర్థః (రా).

ఈ 3 బడబాగ్ని పేర్లు.

వహ్నే ర్ద్వయో ర్జ్వాలకీలా వర్చిర్హేతి శిఖా స్త్రియామ్.

1. జ్వాలః అ. పుం. జ్వాలా ఆ. స్త్రీ. జ్వలతీతి జ్వాలః. 'జ్వల దీప్తౌ' జ్వలించునది (గు).

2. కీలః అ. పుం. కీలా ఆ. స్త్రీ. కీలతి పశ్చాతిగతిం నిరుణద్ధీతి. 'కీల బంధనే' పశ్చాదులయొక్క గతిని నిరోధించునది (గు).

3. అర్చిః స్. న.;ఇ.స్త్రీ. అర్చ్యతే ఇత్యర్చిః. 'అర్చ పూజాయామ్'. అర్చింప బడునది (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. హేతిః ఇ. స్త్రీ. హినోతి ఇతస్తతో గచ్ఛతి వర్ధతే వా. 'హి గతౌ వృద్ధౌ చ'. ఇట్టట్టు చలించునది లేక వృద్ధి పొందునది. హన్యతే అనయేతి హేతిః. 'హన హింసాగత్యోః'. దీనిచేత హింసించబడును (గు).

హేతిశబ్దః సూర్యవహ్నిదీప్తిపర్యాయే స్త్రీలింగః. ఆయుధపర్యాయే ద్వయోః. హేతిశబ్దము సూర్యుడు, అగ్ని, దీప్తి అను అర్థములలో స్త్రీలింగము. ఆయుధ మను అర్థము నిచ్చునప్పుడు పుం, స్త్రీ లింగములలో నుండును (వి). హినోతి హన్తి వా. 'హి గతౌ' (రా).

5. శిఖా ఆ. స్త్రీ. శాఖతే వ్యాప్నోతీతి. 'శాఖృ వ్యాప్తౌ'. వ్యాపించునది(గు).

శినోతి శేతే వా (క్షీ). ఇచ్చట అర్చిహేతిశిఖాశబ్దములు మూడును స్త్రీ లింగమునందు వర్తించునని చెప్పుట ప్రాయికము. 'జ్వాలాభాసో ర్నపుంస్యర్చిః' అని అర్చిశ్శబ్దమునకు పుంలింగముమాత్రము నిషేధింపబడియున్నది కనుక నపుంసకమును కలదు. (గు).

ఈ 5 అగ్నిజ్వాలల పేర్లు.

త్రిషు స్ఫులింగోఽగ్నికణః-

1. స్ఫులిఙ్గిః,—ఙ్గా,-ఙ్గమ్ అ. ఆ. అ. త్రి. స్ఫూకారేణ లింగతి గచ్ఛతీతి. 'లిగి గతౌ'. స్ఫూకారముచేత పోవునది. స్ఫూలతీతి. 'స్ఫుల సంచలనే'. చలించునది (గు).

2. అగ్నికణః అ. పుం. అగ్నేః కణః. అగ్నియొక్క లేశము (గు).
స్ఫునా ఫూత్కారేణ లింగతి. (రా).

ఈ 2 మిణుగురుల పేర్లు.

సన్తాప స్సంజ్వర స్సమౌ. 57

1. సన్తాపః అ. పుం. సమ్యక్ తాపయతీతి. 'తప సంతాపే'. మిక్కిలి తపింపజేయునది (గు).

సంతాపయతి (క్షీ).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. సంజ్వరః అ. పుం. సమ్యక్ జ్వరయతీతి. 'జ్వర రోగే'. మిక్కిలి పీడించునది (గు).

సంజ్వరయతి (షీ).

ఈ 2 వేడిమి పేర్లు.

(ఉల్కా స్యా న్నిర్గతజ్వాలా భూతి ర్భసితభస్మనీ, [24]
క్షారో రక్షా చ దావస్తు దవో వనహుతాశనః). [25]

1. ఉల్కా ఆ. స్త్రీ. నిర్గతజ్వాలా అజ్వాలా సాగ్ని ర్ఉల్కా. మంటలేని నిప్పు భూతి భసిత భస్మ క్షార రక్షా శబ్దములు బూడిద పేర్లు. దావ, దవ శబ్దములు కార్చిచ్చు పేర్లు. — (అధికపాఠనామములు).

ధర్మరాజః పితృపతిః సమవర్తీ పరేతరాట్,
కృతాన్తో యమునాభ్రాతా శమనో యమరాడ్యమః. 58
కాలో దణ్డధరః శ్రాద్ధదేవో వైవస్వతోఽన్తకః.

1. ధర్మరాజః అ. పుం. యథాపరాధదండదానేన ధర్మస్య రాజా. అపరాధమునకు తగినట్లు శిక్షించుటచేత ధర్మమునకు రాజు (గు).

2. పితృపతిః ఇ. పుం. పితౄణాం కవ్యవాహనాదీనాం పతిః. పితృదేవతలయిన కవ్యవాహనాదులకు పతి (గు).

3. సమవర్తీ న్. పుం. సమం వర్తితుం శీల మస్యేతి. 'వృతు వర్తనే' అందరియందును పక్షపాతము లేక సమముగా వర్తించు స్వభావము కలవాడు (గు).

సమవర్తీ రిపౌ మిత్రే చ సమవర్తనాత్. శత్రువులు మిత్రుల యెడల సమముగా వర్తించువాడు (క్షీ). 'సమం వర్తితుం శీల మస్య (వి).

4. పరేతరాట్ జ్. పుం. పరేతాః మృతాః తేషాం రాట్. పరేతులనగా మృతి చెందినవారు. వారికి ప్రభువు (గు).

పరేతేషు రాజతే. 'రాజృ దీప్తౌ'. మృతులలో ప్రకాశించువాడు (గు).

5. కృతాన్తః అ. పుం. కృతః అంతో వినాశః యేన సః.ఇతనిచే వినాశనము చేయబడును. (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. యమునాభ్రాతా ఋు. పుం. యమునానద్యాః భ్రాతా. యమునానదికి తోడబుట్టినవాడు (గు).

7. శమనః అ. పుం. శమయతి ప్రాణినః ఇతి. 'శము ఉపశమనే' ప్రాణులను శమింపజేయువాడు (గు).

8. యమరాట్ ట్. పుం. యమనాత్ యమాః ప్రజాసంయమోద్యమాః మృత్యుప్రభృతయోఽస్య కింకరాః. 'యము ఉపరమే'. తేషు రాజత ఇతి. 'రాజృ దీప్తౌ'. ఇతని కింకరులైన మృత్యువు మొదలైనవారు. ప్రజల నియమించువారు కనుక యము లనబడుదురు. వారికి రాజు (గు).

యమేన రాజతే. సంయమముచే ప్రకాశించువాడు (క్షీ).

9. యమః అ. పుం. యమయతీతి 'యము ఉపరమే'. దండించువాడు. యమునయా సహ యమళత్వేన జాతత్వాత్ యమః. యమునతోకూడ కవలగా పుట్టినవాడు (గు).

యమయతి నియతిం నియచ్ఛతీతి (వి).

10. కాలః అ. పుం. కలయతి ధర్మాధర్మాభ్యాం మాయుషో వా సంఖ్యానం కరోతీతి. 'కల శబ్దసంఖ్యానయోః'. ధర్మాధర్మముల నైనను, ఆయువునైనను లెక్కపెట్టువాడు (గు).

కాలయతీతి కాలః. కాలవర్ణత్వాద్వా. కాలము గణించువాడు లేదా నల్లని వర్ణము కలవాడు (రా).

11. దణ్డధరః అ. పుం. కాలదండాఖ్యస్య దండస్య ధరః. దండం ధారయతీతి వా. 'ధృఞ్ ధారణే'. కాలదండమనెడి దండమును ధరించినవాడు (గు).

12. శ్రాద్ధదేవః అ. పుం. శ్రాద్ధస్య దేవః. పితృకర్మమునకు దేవుడు (గు).

శ్రాద్ధదేవః పితృపతిత్వాత్. శ్రాద్ధే దేవత్వా ద్వా. యద్వా వివస్వదపత్యసామాన్యాత్ భీమవత్. యద్భర్గః - "శ్రాద్ధే దేవోఽర్క-జో మనుః" పితృపతి కనుక శ్రాద్ధదేవుడు. శ్రాద్ధమందు దేవుడు. సూర్యుని కుమారుడగుటయను సమానధర్మముచే శ్రాద్ధదేవుడు. మనువు వలె. (వి). శ్రాద్ధస్య దేవః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంశభావత్వాత్ పితృపతిత్వాద్వా. శ్రాద్ధమునకు దేవుడు. అంశభావముచే లేదా పితృపతిత్వముచే. (రా).

13. వైవస్వతః అ- పుం. వివస్వతః సూర్యస్య అపత్యమ్. సూర్యుని కొడుకు (గు).

14. అన్తకః అ. పుం. అంతం నాశం కరోతీ త్యంతకః. 'డు కృఞ్ కరణే'. నాశమును చేయువాడు (గు).

అన్తయ త్యంతకః (క్షీ).

ఈ 14 యముని పేర్లు.

రాక్షసః కౌణపః క్రవ్యాత్ క్రవ్యాదోఽనుప ఆశరః, 59
రాత్రించరో రాత్రిచరః కర్బురో నికషాత్మజః,
యాతుధానః పుణ్యజనో నైర్ఋతో యాతురక్షసీ. 60

1. రాక్షసః అ. పుం. రక్ష ఏవ రాక్షసః. రక్షస్సే రాక్షసుడు (గు)

రక్ష త్యస్మాదితి రక్షః. "రక్ష పాలనే". రక్ష ఏవ రాక్షసః (రా).

2. కౌణపః అ. పుం. కుణపః శవః. తద్భక్షణాత్ కౌణపః. కుణప మనగా శవము. దానిని భక్షించువాడు. పా. కోణపః. దిశోః కోణం పాతీతి. దక్షిణ పశ్చిమదిక్కుల మూలను రక్షించువాడు (గు).

కుణప మత్తి (క్షీ). కుణపం శవం భక్షయితుం శీల మస్య. కోణపస్య నిర్ఋతే రయం కౌణపః. కోణపు డనగా నిర్ఋతి. అతనికి సంబంధించినది (రా).

3. క్రవ్యాత్ ద్. పుం.
4. క్రవ్యాదః అ. పుం. } క్రవ్యం మాంస మత్తీతి క్రవ్యాత్, క్రవ్యాదశ్చ. "అద భక్షణే". క్రవ్య మనగా మాంసము. దానిని భక్షించువాడు కనుక క్రవ్యాత్తు, క్రవ్యాదుడును.

క్రవ్య మామమాంస మత్తి క్రవ్యాత్. పచ్చిమాంసము తినువాడు (వి). క్రవ్యే చ ఇతి విట్. ఆదోఽనన్నే ఇత్యేవ సిద్ధేఽణ్బాధనార్థమిదమ్. తేనామ మాంసభక్షకే క్రవ్యాదః ఇతి న భవత్యేవ. కృత్తం ఛిన్నం తదేవ పున ర్విశేషతః కృతం పక్వం చ భుంక్తే ఇతి క్రవ్యాదః. నరుకబడిన మాంసమునే సంస్కరించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వండి భుజించువాడు క్రవ్యాదుడు. యోగార్థస్య వ్యవస్థితత్వేఒపి గౌణ్యా ఉభయోః (క్రవ్యాత్-క్రవ్యాదశబ్దయోః) సామాన్యేన ప్రయోగః (రా).

5. అస్రపః అ. పుం. అస్రం రక్తం పిబతీతి. 'పా పానే'. రక్తమును పానము చేయువాడు. పా. అశ్రపః. న శ్రపయతి మాంసాదిక మిత్యశ్రపః. 'శ్రా పాకే' మాంసాదులను పచనము చేయక భక్షించువాడు. పా-అసృక్పః. అసృక్ పిబతీతి. నెత్తురు త్రాగువాడు (గు).

6. ఆశరః అ. పుం. ఆశృణాతి హినస్తీతి. 'శృ హింసాయామ్'. హింసించువాడు. పా. ఆసురః. అసూన్ రాతీ త్యసురః.అసుర ఏవ ఆసురః 'రా ఆదానే' ప్రాణముల నపహరించువాడు ఆసురుడు. అసురుడే ఆసురుడు (గు).

7. రాత్రించరః అ. పుం.
8. రాత్రిచరః అ. పుం.

రాత్రౌ చరతీతి రాత్రించరః, రాత్రిచరశ్చ. 'చర గతిభక్షణయోః'. రాత్రియందు సంచరించువాడును భక్షించువాడును కనుక రాత్రించరుడు, రాత్రిచరుడును (గు).

9. కర్బురః అ. పుం. కర్బురః. చిత్రవర్ణము కలవాడు (గు).

కర్బురో వర్ణేన, 'కర్వ్ హింసాయాం' వా (క్షీ.). కృణాతి హినస్తీతి కర్బురః. హింసించువాడు (వి)

10. నికషాత్మజః అ. పుం. నికషతి హినస్తీతి నికషా రాక్షసమాతా, తస్యాః ఆత్మజః. "కష హింసాయామ్". నికష యను రాక్షసస్త్రీకి కొడుకు (గు).

నికషా రక్షసాం మాతేతి నామమాలా. ఆతో నైకక్షేయభ్రాంత్యా కైక సేయ మాహుః (క్షీ).

11. యాతుధానః అ. పుం. యాతునామ ధీయతేఒస్మిన్నితి. 'డుధాఞ్ ధారణ పోషణయోః'. యాతువనెడి నామము ధరించినవాడు (గు).

యాతూని యాతనాః ధీయన్తేఒస్మిన్. తీవ్రవేదన లితనియందు కలవు (క్షీ). యాతునా ధీయతేఒత్రేతి. ఇచట తీవ్రవేదన యుండును (వి). పా-జాతు ధానః. జాతు కదాచిత్ ధానం సన్నిధాన మస్యేతి. ఒకానొకప్పుడు ఇతడు చెంతకు వచ్చును (రా).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. పుణ్యజనః అ. పుం. విరుద్ధలక్షణయా పుణ్యవాన్ జనః. విపరీత లక్షణచేత పుణ్యము కలవాడు (గు).

13. నైఋతః అ. పుం. నిర్ఋతే ర్దిక్పాలస్య అపత్యమ్. నిర్ఋతి యనెడి దిక్పాలకుని కొడుకు (గు).

14. యాతు ఉ. న. యాతయతి వ్యథయతీతి యాతు. వ్యథ పెట్టెడివాడు (గు).

యాతు శబ్దః భీమవత్ (క్షీ). యాతి రక్షాంసీతి. రక్షస్సులను చేరువాడు. 'యా ప్రాపణే' (వి).

15. రక్షః స్. పుం. రక్షత్యాత్మాన మేవేతి. 'రక్ష పాలనే'. తన ప్రాణము రక్షించుకొనువాడు. రక్ష్యతేఽనేన విదిగితి రక్షః. ఇతనిచేత నొక విదిక్కు రక్షింప బడుచున్నది (గు).

రక్షం త్యస్మాదితి. ఇతనినుండి కాపాడుకొందురు (క్షీ). రక్ష్యతే ఽస్మాత్ జగత్. ఇతని నుండి లోకము కాపాడబడును. (వి).

ఈ 15 నిర్ఋతి పేర్లు.

ప్రచేతా వరుణః పాశీ యాదసాం పతి రప్పతిః,

1. ప్రచేతాః స్. పుం. ప్రకృష్టం చేతః యస్య సః. మంచి మనస్సు కల వాడు (గు).

ప్రచేతయతే. చక్కని ఆలోచన చేయువాడు (క్షీ).

2. వరుణః అ. పుం. వృణోతి వరా నముం లోకః ఇతి. జనము ఇతనిని వరము లడుగుచున్నది. వృణోతి అరీన్ పాశైరితి వా. పాశములచేత శత్రువు లను కట్టువాడు (గు).

వ్రియతే వృణోతి వా. కోరబడువాడు లేదా బంధించువాడు (రా).

3. పాశీ న్. పుం. పాశోఽస్యాస్తీతి. పాశము ఆయుధముగా కలవాడు (గు).

4. యాదసాంపతిః ఇ. పుం. యాదసాం జలజంతూనాం పతిః. యాదస్సు లనగా జలజంతువులు. వానికి పతి. ఆలుక్సమాసము (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. అప్పతిః ఇ. పుం. అపాం పతిః. అప్పు లనగా జలము; దానికి పతి (గు).

ఈ 5 వరుణుని పేర్లు

శ్వసనః స్పర్శనో వాయు ర్మాతరిశ్వా సదాగతిః, 61
పృషదశ్వో గంధవహో గంధవాహానిలాశుగాః,
సమీర మారుత మరుజ్జగత్ప్రాణ సమీరణాః. 62
నభస్వ ద్వాత పవన పవమాన ప్రభంజనాః.
(ప్రకంపన శ్చాతిబలో జంఝూవాత స్సవృష్టికః.)

1. శ్వసనః అ. పుం. శ్వసం త్యనేన ప్రాణినః ఇతి శ్వసనః. 'శ్వస ప్రాణనే' ఇతనిచే ప్రాణులు బ్రతుకుదురు (గు).

2. స్పర్శనః అ. పుం. స్పృశతీతి స్పర్శనః. 'స్పృశ సంస్పర్శనే'. స్పృశించు వాడు (గు).

3. వాయుః ఉ. పుం. వాతీతి వాయుః. 'వా గతిగంధనయోః'. విసిరెడు వాడు (గు).

4. మాతరిశ్వా న్. పుం. మాతరి ఆకాశే శ్వయతి వర్ధతే ఇతి. 'టు ఓ శ్వి గతి వృద్ధ్యోః' ఆకాశమునందు వృద్ధిపొందువాడు (గు).

మాతరి జనన్యాం శ్వయతి వర్ధతే సప్తసప్తకరూపత్వాత్ (రా).

5. సదాగతిః ఇ. పుం. సదా గతిః గమనం యస్య సః. సర్వదా సంచరించు వాడు (గు).

6. పృషదశ్వః అ. పుం. పృషత్ మృగవిశేషః అశ్వః యస్య సః. పృషత్తనగా ఒకానొక మృగము. అది వాహనముగా కలవాడు పృషంతి జలబిందవః అశ్వా అస్యేతి వా. జలబిందువులు వాహనముగా కలవాడు. పృషతా మశ్వ ఇతి వా. జలబిందువులకు వాహనమైనవాడు. తద్యుతగతిత్వా దశ్వత్వనిరూపణమ్. వానిని మోసికొనిపోవుటవలన అశ్వత్వనిరూపణము (గు).

7. గన్ధవహః అ. పుం. గంధస్య వహః. 'వహ ప్రాపణే.' గంధమును వహించువాడు (గు).

వహతీతి వహః. గంధస్య వహః (రా).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. గన్ధవాహః అ. పుం. గంధం వహతీతి. 'వహ ప్రాపణే.' గంధమును వహించువాడు (గు).

9. అనిలః అ. పుం. అనం త్యనేనే త్యనిలః. 'అన ప్రాణనే'. ఇతనిచేత బ్రతుకుదురు (గు).

న నిలతి. 'ణిల గహనే'(?) (షీ).

10. ఆశుగః అ. పుం. ఆశు గచ్ఛతీతి. 'గమ్ఌ గతౌ.' శీఘ్రముగ పోయెడువాడు (గు).

11. సమీరః అ. పుం. సమ్యక్ ఈరతి గచ్ఛతీతి. 'ఈర గతౌ.' లెస్సగా ఆచరించువాడు (గు).

సమ్యక్ ఈర్తే గచ్ఛతి. ఈరయతి ప్రేరయతి వా. 'ఈర గతౌ' (రా).

12. మారుతః అ. పుం. మరుదేవ మారుతః. చెప్పబోవు మరుచ్ఛబ్దమునకు కల యర్థమే మారుతశబ్దమునకును (గు).

మ్రియంతే అనేన వృద్ధేన వినా వా. ఈయన వృద్ధినొందినను, ఈయన లేకున్నను జనులు మృతి నొందుదురు (రా).

13. మరుత్ త్. పుం. కుపితేన అనేన మ్రియతే లోక ఇతి మరుత్. 'మృఙ్ ప్రాణత్యాగే.' కుపితుడైన ఇతనిచేత లోకము మృతి పొందింపబడును (గు).

14. జగత్ప్రాణః అ. పుం. జగతాం ప్రాణః. జగత్తులకు ప్రాణమైనవాడు.
జగత్ - ప్రాణః ఇతి భిన్నపదం వా. (గు)
జగత్ త్. పుం. గచ్ఛతీతి జగత్. 'గమ్ఌ గతౌ'. సంచరించువాడు (గు).
ప్రాణః అ. పుం. ప్రాణం త్యనేన. 'అన ప్రాణనే'. ఇతనిచేత ప్రాణులు బ్రతుకుదురు (గు).

15. సమీరణః అ. పుం. సమ్యక్ ఈరితుం గంతుం శీల మస్య. 'ఈర గతౌ' లెస్సగా సంచరించు స్వభావము కలవాడు (గు).

సమ్యక్ ఈరయతి. 'ఈర ప్రేరణే'. లెస్సగా ప్రేరణ చేయువాడు (వి).

16. నభస్వాన్. త్. పుం. నభఃకారణత్వాత్ నభోఽస్యాస్తీతి నభస్వాన్. ఆకాశము ఉత్పత్తి స్థానముగా గలవాడు (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17. వాతః అ.పుం. వాతీతి వాతః. 'వా గతిగంధనయోః'. వీచుచుండెడివాడు (గు).

18. పవనః అ.పుం. } పునాతీతి పవనః, పవమానశ్చ. 'పూఙ్ పవనే'.
19. పవమానః అ. పుం. } పవిత్రము చేయువాడు కనుక పవనుడు, పవమానుడును. పవతీతి వా పవనః, పవమానశ్చ. 'పవ గతౌ'. సంచరించువాడు(గు).

పవతేఽతి పవనః (ఖీ). పూఙ్ పవనే (వి).

20. ప్రభంజనః అ. పుం. ప్రభంజతి వృక్షశాఖాదిక మితి. 'భంజు అవమర్దనే'. వృక్షశాఖాదులను విరుగగొట్టువాడు (గు).

ప్రభనక్తి (ఖీ). ప్రభంజయతి. 'భంజో ఆమర్దనే' (వి).

ఈ 20 వాయువు పేర్లు.

ప్రాణోఽపాన స్సమాన శ్చోదానవ్యానౌ చ వాయవః. 63
[హృది ప్రాణో గుదేఽపాన స్సమానో నాభిసంస్థితః,
ఉదానః కణ్ఠదేశస్థో వ్యాన స్సర్వశరీరగః.
నాగశ్చ కూర్మ్మః కృకరో దేవదత్తో ధనఞ్జయః,
వాద్వారే నాగ ఆఖ్యాతః కూర్మ ఉన్మీలనే స్మృతః.
కృకరాచ్చ క్షుతం జ్ఞేయం దేవదత్తా ద్విజృమ్భణమ్,
న జహాతి మృతం వాపి సర్వవ్యాపీ ధనఞ్జయః.]
శరీరస్థా ఇమే-

1. ప్రాణః అ. పుం. ప్రకర్షేణ అనం త్యనేనేతి ప్రాణః. ప్రాణశబ్దము మొదలు వ్యానశబ్దము వఱకు నొక ధాతువు. 'అన ప్రాణనే'. దీనిచేత లెస్సగా బ్రతుకుదురు. ప్రకర్షేణ బహి రానయతి శ్వాసాదీ నితి వా. ప్రకర్షముగా శ్వాసాదులను బయలు వెడలించునది. 'ణీఞ్ ప్రాపణే'. (గు).

ప్రసరణేన అనిత్యనేన ఇతి ప్రాణః. ప్రసరణముచే దీనిచే జీవించుచున్నాడు (ఖీ). ప్రకర్షేణ బహి రాయాతి. అధికముగా బయటకు వచ్చును (వి).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. అపానః అ. పుం. అధో విణ్మూత్రాదిత్యాజనా దనం త్యనేనే త్యపానః. దీనిచేత విణ్మూత్రములు మొదలైనవి అధోముఖములై ప్రాణులు జీవించును. అధో మలా న్నయతీ త్యపానః. విణ్మూత్రాదుల నధోభాగము నొందించునట్టిది (గు).

అపనరణేన అని త్యనేనే త్యపానః. విణ్మూత్రాదులను త్రోసిపుచ్చుటచే దీనిచే జీవించును (క్షీ).

3. సమానః అ. పుం. సమ్య గనం త్యనేన. దీనిచేత లెస్సగా బ్రతుకుదురు. సర్వత్ర అన్నగాది నయతీతి వా. దేహమం దంతట నెత్తురు మొదలైనవానిని పొందించునది గు).

ఆనమంతాత్ అనిత్యనేన. దీనిచే చక్కగా జీవించును (క్షీ).

4. ఉదానః అ. పుం. భాషణాదిసామర్థ్యజనతాత్ ఊర్ధ్వ మనం త్యనేనేతి. మాటలాడుట మొదలైన సామర్థ్యమును కలుగజేయుటవలన ఊర్ధ్వప్రదేశమున దీవిచే బ్రతుకుదురు. ఉత్ ఊర్ధ్వ మానయతి. శబ్దాదుల నూర్ధ్వమునకు తెచ్చునది (గు).

5. వ్యానః అ. పుం. విశేష మనం త్యనేన. దీనిచేత విశేషముగా బ్రతుకుదురు. వినయతీతి వ్యానః. శరీరమం దంతట నుండునది (గు)

ఇమే = ఈ ప్రాణాది శబ్దములు, శరీరస్థాః = శరీరమం దుండెడి వాయువుల పేర్లు. ఈ వాయువు లుండెడి ప్రదేశములు — హృది ప్రాణః, గుదే అపానః, సమానో నాభి నంస్థితః, ఉదానః కంఠదేశస్థః, వ్యానః సర్వ శరీరగః. ప్రాణము హృదయమునం దుండి, గర్భమునం దన్నాదులను ప్రవే శింపజేయుచుండును. అపానము గుదస్థానమునం దుండి విణ్మూత్రరేతస్సుల నధోముఖము నొందించును. సమానము నాభియం దుండి అన్నాదుల జీర్ణము నొందించును. ఉదానము కంఠస్థానమునం దుండి భాషణాదులను పుట్టించును. వ్యానము సర్వశరీరమునం దుండి స్వేదాస్రుజ్మి మేషాదులను పుట్టించును (గు).

రంహస్తరసీ తు రయః స్యదః

జవః-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. రంహఃన్. న. రంహ త్యనేన రంహఃం. 'రహి గతౌ'. దీనిచేత జనము గమనయుక్తమగును (గు).

రమతేఽనేన వా. దీనిచే క్రీడింతురు. (రా)

2. తరఃన్. న. తరత్యనేన తరఃం. 'తృ ప్లవనతరణయోఃం'. దీనిచేత జనము తరించుచున్నది (గు).

3. రయఃఅ. పుం. రయ త్యనేనేతి. "రయ గతౌ" దీనిచేత జనము గమనయుక్తమగును (గు).

రిణాతి రయతే వాఽనేన (క్షీ). "రీ గతిరేషణయోఃం" "రయ గతౌ" (రా)

4. స్యదఃఅ. పుం. స్యందతేఽనేనేతి. "స్యందూ ప్రస్రవణే". దీనిచేత గమనయుక్తమగును (గు).

5. జవఃఅ. పుం. జవ త్యనేనేతి. 'జు గతౌ'. జనము దీనిచేత పరుగిడును. వాయుధర్మత్వా త్తదసంతరనిరూపణమ్. వాయుధర్మ మగుటచే వెనువెంటనే చెప్పబడినది. (గు).

జవతేఽనేన. 'జుజ్ గతౌ' (వి).

ఈ 5 గమనవేగము పేర్లు.

అథ శీఘ్రం త్వరితం లఘు క్షిప్ర మరం ద్రుతమ్. 64
సత్వరం చపలం తూర్ణ మవిలంబిత మాశు చ.

1. శీఘ్రమ్ అ. న. శీఃశయనం జిఘ్రతి హరతీతి. 'శీఙ్ స్వప్నే'. 'ఘ్రా గంధోపాదానే'. శయనమును హరించునది. శీఘ్రంతే యేన తత్ శీఘ్రమ్. 'శీఘ్ర వ్యాప్తౌ'. దీనిచేత వ్యాపింతురు (గు).

శింఘతి వ్యాప్నోతి (క్షీ). శింఘతి యేన ధర్మేణ శీఘ్రమ్. "శిఘి వ్యాప్తౌ' వ్యాపింపజేయునది (వి). 'శిఘి ఆఘ్రాణే' (రా).

రంహ ఆదయఃసవేగగతివచనాఃశీఘ్రాదయస్తు ధర్మవచనా ఏవ. అత ఏవ "శీఘ్రం పచతీతి" ప్రయోగఃన తు "జవం పచతీతి". ఇతి వదంతి. వస్తుతస్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంహఃప్రభృతయో వేగాఖ్యగుణపరాః, శీఘ్రాదయస్తు కాలాల్పత్వపరాః—ఇతి. 'రంహః' మొదలైనవి వేగముగా పోవుటను తెలుపును. శీఘ్రాదులు ధర్మమును మాత్రమే తెలుపును. కావుననే "శీఘ్రం పచతి" అని ప్రయోగమున్నది కాని 'జవం పచతి' అని ప్రయోగము లేదు అందురు. వాస్తవమున, రంహః మున్నగునవి వేగమను గుణమును తెలుపును. శీఘ్రాదులు కాలమయొక్క అల్పత (తక్కువకాలము) ను తెలుపును. (రా).

2. త్వరితమ్ అ. న. త్వరం త్యనేనేతి. "ఞా త్వరా సంభ్రమే". దీనిచేత సంభ్రమింతురు(గు).

త్వరతే స్మ (క్షీ). త్వరతే అనేన. 'ఞా త్వరా సంభ్రమే' (వి).

3. లఘు ఉ. న. లంఘ్యతేఽనేనేతి లఘు. "అఘి లఘి గత్యాక్షేపే"- దీనిచేత లంఘింపబడును (గు).

లంఘతే ఇతి లఘు. "లఘి గతౌ" (రా).

4. క్షిప్రమ్ అ. న. క్షిప్యతేఽనేనేతి క్షిప్రమ్. "క్షిప ప్రేరణే". దీనిచేత ప్రేరేపింపబడుదురు (గు).

క్షిపతీతి క్షిప్రమ్. ప్రేరించునది (క్షీ).

5. అరమ్ అ. న. ఇయర్త్యనేనే త్యరమ్. 'ఋ గతౌ'. దీనిచేత నడతురు(గు).

ఆర మవ్యయమ్. అర్తే రచి వా నామే త్యన్యే. 'అరమ్' అనునది అవ్యయము. ఋ ధాతువున కచ్ప్రత్యయము చేర్చగా ఏర్పడిన నామపద మని కొందరు (క్షీ). ఋచ్ఛతి అనేన అరమ్. దీనిచే పోవుదురు (వి).

6. ద్రుతమ్ అ. న. ద్రవం త్యనేనేతి ద్రుతమ్. 'ద్రు గతౌ'. దీనిచేత పరుగెత్తుదురు (గు).

ద్రవతి స్మ (క్షీ).

7. సత్వరమ్ అ. న. త్వరయా సహ వర్తత ఇతి. త్వరతో కూడినది (గు).

8. చపలమ్ అ. న. చోప త్యనేనేతి. 'చుప మందాయాం గతౌ'. దీనిచేత జనము చపల మగును (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. తూర్ణమ్ అ. న. త్వర త్యనేనేతి. 'ఞీ త్వరా సంభ్రమే' తురతేఽనేనేతి తూర్ణమ్. 'తుర త్వరణే'. దీనిచేత జనము త్వరిత మగును (గు).

త్వరతే స్మ (రా).

10. అవిలమ్బితమ్ అ. న. న విలంబ్యతేఽనేన. 'లబి ఆలంబనే'. దీనిచేత విలంబము లేకయుండును (గు).

న విలంబతే స్మ (క్షీ). న విలంబతేఽస్మాత్ (వి). విలంబతే స్మ ఇతి విలంబితమ్. 'లబి అవస్రంసనే'. న విలంబితమ్ (రా).

11. ఆశు ఉ. న. అశ్నుతే అనేనే త్యాశు. 'అశూ వ్యాప్తౌ'. దీనిచేత వ్యాపింతురు (గు).

ఈ 11 తొందర పేర్లు.

సతతానారతాక్షాన్త సన్తతావిరతానిశమ్. 65
నిత్యానవరతాజస్ర మపి-

1. సతతమ్ అ. న. సంతన్యతే ఽ నేనేతి. 'తను విస్తారే'. దీనిచేత విస్తరింప జేయబడుచున్నది (గు).

సంతన్యతే స్మ (క్షీ).

2. అనారతమ్ అ. న. న విద్యతే ఆరతం విరామో యస్మిన్ త దనారతమ్. ఆరత మనగా తెరపి; అది లేనిది (గు).

ఆఙ్పూర్వో రతి ర్విరామే. అవిద్యమాన మారతం యస్మిన్ (రా).

3. అక్షాన్తమ్ అ. న. న విద్యతే క్షాంతిః యస్మిన్ తదక్షాన్తమ్. దీనియందు విక్షాంతి లేదు. న క్షామ్యత్యత్ర. 'క్షము తపసి ఖేదే చ'. దీనియందు బడలిక లేదు (గు).

4. సన్తతమ్ అ. న. సంతన్యతేఽనేనేతి సంతతమ్. దీనిచేత విస్తరింప జేయబడుచున్నది (గు).

5. అవిరతమ్ అ. న. న విద్యతే విరతిః విరామో యస్మిన్ తదవిరతమ్. విరతి యనగా తెంపు. అది లేనిది (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాస్తి విరత మస్య (వి).

6. అనిశమ్ అ న. నాస్తి నిశా విచ్ఛేదకాలః యస్మిన్ తదనిశమ్. రాత్రి వగలు అను భేదము లేనిది (గు).

నిశా = వ్యాపారరాహిత్య ముపచారాత్. నాస్తి నిశా ఽ స్మిన్ (రా).

7. నిత్యమ్ అ. న. నియతం భవతీతి నిత్యమ్. నియతమైనది (గు)

నియతం భవమ్ (క్షీ). నియమేన భవమ్ (రా).

8. అనవరతమ్ అ. న. న విద్యతే అవరతం విరామో యస్మిం స్తత్. ఆవరత మనగా ఎడతెగుట. అది లేనిది (గు).

9. అజస్రమ్ అ. న. న జస్యతే న విచ్ఛిద్యతే ఇతి. 'జసు ఉపక్షయే'. విచ్ఛేదము లేనిది (గు).

న జస్యతి. 'జసు మోక్షణే' (రా).

ఈ 9 ఎడతెగని యునికికి పేర్లు.

అథాతిశయో భరః,

అతివేల భృశాత్యర్థాతిమాత్రోద్గాఢ నిర్భరమ్. 66

తీవ్రైకాన్తనితాన్తాని గాఢబాఢదృఢాని చ.

1. అతిశయః అ. పుం. అతిశేతే అనేనే త్యతిశయః. "శీఙ్ స్వప్నే". అన్నియు దీనిచేత నతిశయింపబడును (గు).

అతిశేతే జయతి అనేన (క్షీ). సతతం = క్రియాన్తరై రవ్యవధానమ్. అతిశయస్తు పౌనఃపున్యమ్ ఇతి భేదః. అతిశేతే ఇతి, అతిశయనం వా అతిశయః (రా).

2. భరః అ. పుం. బిభర్తీతి. 'భృఞ్ భరణే' అన్నిటిని భరించునది (గు).

భరః = పూర్ణతా (క్షీ). భరతీతి భరః; భరణం భరః వా. (రా).

3. అతివేలమ్ అ. న. వేలా మర్యాదా, తా మతిక్రాంతమ్. మర్యాద నతిక్రమించినది (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. భృశమ్ అ. న. భిభర్తీతి భృశమ్. 'భృష్ భరణే'. భరించునట్టిది(గు).

భృశతే ఇతి భృశమ్. 'భృశు భ్రంశు అధఃపతనే' అంతర్భావిత ణ్యర్థాత్ కః (రా).

5. అత్యర్థమ్ అ. న. అర్థం విషయ మతిక్రాంతమ్. మితిమీరినది (గు).

అర్థో నివృత్తిః, విషయో వా. త మతిక్రాంతమ్. అర్థ మనగా మరలుట లేదా విషయము. దానిని మీరినది (రా).

6. అతిమాత్రమ్ అ. న. మాత్రం స్తోక మతిక్రాంతమ్. అల్పమును మించినది (గు).

అతిక్రాంతం మాత్రామ్ (క్షీ).

7. ఉద్గాఢమ్ అ. న. ఉద్గాహతే ప్రాదుర్భవతీతి. 'గాహూ విలోడనే'. ఉన్నతమై తోచునట్టిది (గు).

8. నిర్భరమ్ అ. న. నిశ్శేషో భరో యస్మిన్ తత్. ఇందు సమస్తమైన భరము నిశ్శేషమై ఉండును (గు).

9. తీవ్రమ్ అ. న. తీవతీతి తీవ్రమ్. 'తీవ స్థౌల్యే' అధికమై యుండునది(గు).

10. ఏకాన్తమ్ అ. న ఏకః అంతః నిశ్చయో యత్ర తత్ ఏకాన్తమ్. ముఖ్యమైన నిశ్చయము కలది (గు).

11. నితాన్తమ్ అ. న. నితరాం తామ్యతీతి నితాంతమ్. 'తము గ్లానౌ కాంక్షాయాం చ'. మిక్కిలి కాంక్షించునట్టిది (గు).

12. గాఢమ్ అ. న. గాహతే గాఢమ్. 'గాహూ విలోడనే'. కలియబెట్టునది (గు).

13. బాఢమ్ అ. న. బాహతే ఇతి బాఢమ్. 'బాహృ ప్రయత్నే'. యత్నము చేయబడునట్టిది (గు).

14. దృఢమ్ అ. న. దృహతీతి దృఢమ్. 'దృహ వృద్ధౌ'. ప్రకాశించునట్టిది(గు).

ఈ 14 అతిశయమైన క్రియకు (క్రియాతిశయమునకు) నామములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్లీబే శీఘ్రా ద్యసత్త్వే స్యాత్ త్రిష్వేషాం భేద్యగామి యత్. 67

శీఘ్రాదయో దృఢాంతా శ్శబ్దాః అసత్త్వే గుణవాచిత్వే క్రియావిశేషణత్వే వా క్లీబే నపుంసకలింగే ఏవ స్యుః. శీఘ్రశబ్దము మొదలు దృఢ శబ్ద పర్యంతము గల శబ్దములు క్రియావిశేషణములును, గుణవాచకములును నైనపుడు నపుంసకలింగములు. క్రియావిశేషణత్వే యథా-శీఘ్రం భుంక్తే = త్వరగా భుజించుచున్నాడు. సతతం గచ్ఛతి = ఎల్లప్పుడు నడచుచున్నాడు. క్షిప్రం కరోతి = త్వరగా చేయుచున్నాడు ఇత్యాదులు. గుణవృత్తిత్వే యథా-అశ్వస్య శీఘ్రం = అశ్వముయొక్క- వడి. తూలస్య లఘు = దూదియొక్క- చులకన మొదలైనవి. అత్ర అతిశయభరశబ్దా తు పుంలింగా ఏవ. పుంలింగేన నిర్దేశాత్. గంధస్య అతిశయః, పుష్పాణాం భర ఇత్యాది. అతిశయభరశబ్దములు సదా పుంలింగములు. పుంలింగముచే నిర్దేశింపబడుటవలన. ఉదా-గంధస్య అతిశయః, పుష్పాణాం భరః. త్రిష్వేషాం భేద్యగామి యత్. ఏషాం శీఘ్రాదిపదానాం మధ్యే యత్ శబ్దస్వరూపం భేద్యగామి (సత్త్వగామి) విశేష్యగామి - తత్ త్రిషు లింగేషు భవతి. శీఘ్రాదిపదములలో నేది విశేష్యలింగమును పొందునో, అది 3 లింగములయందును వర్తించును. తద్యథా - శీఘ్రః అశ్వః = వడిగల గుఱ్ఱము, క్షిప్రా జరా = త్వరగా నల్లుకొనునట్టి ముదిమి. సతతం సుఖమ్ = ఎడలేని సుఖము మొదలైనవి. (గు).

'అతిశయం పచతి' ఇతి ప్రయోగస్తు క్రియావిశేషణత్వాత్ కర్మత్వేన ద్వితీయయా. క్లీబతా తు న, నియతలింగత్వాత్. 'అతిశయం పచతి' అను ప్రయోగమున 'అతిశయం' అనుట క్రియావిశేషణ మగుటచే కర్మగా ద్వితీయ వచ్చుటచే. అంతేకాని నపుంసకత్వముచే కాదు. 'అతిశయః' అనునది నియత లింగము (పుంలింగము మాత్రమే) (రా).

కుబేర శ్రవ్యపుష్పకనభో యక్షరాడ్ గుహ్యకేశ్వరః,
మనుష్యధర్మా ధనదో రాజరాజో ధనాధిపః. 70

కిన్నరేశో వైశ్రవణః పౌలస్త్యో నరవాహనః,
యక్షైకపిం గైలబిల శ్రీద పుణ్యజనేశ్వరాః. 71

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. కుబేరః అ. పుం. కుత్సితం బేరం శరీరం యస్య సః. బేర మనగా శరీరము. కుత్సిత మైన శరీరము కలవాడు (గు).

కుత్సితం బేరం దేహోఽస్య. కుష్ఠిత్వాత్. కుష్ఠవ్యాధిగ్రస్తుడు కాన కుత్సితమైన శరీరము కలవాడు (షీ). కుంబతి ధనమ్. 'కుబి ఆచ్ఛాదనే' ధనము దాచువాడు (రా).

2. త్ర్యంబకసఖః అ. పుం. త్ర్యంబకస్య శివస్య సఖా. శివుని సఖుడు (గు).

3. యక్షరాట్ జ్. పుం. యక్షేషు రాజతే. 'రాజృ దీప్తౌ'. యక్షులకు ప్రభువై ప్రకాశించువాడు (గు).

4. గుహ్యకేశ్వరః అ. పుం. గుహ్యకా నిధిగోపకాః. తేషా మీశ్వరః. గుహ్యకులు నిధిరక్షకులు, వారికి ప్రభువు (గు).

గుహ్యం కాయతి. 'కై శబ్దే'. నిధిని కాపాడువాడు - గుహ్యకుడు. గుహ్యకానా మీశ్వరః. (రా).

5. మనుష్యధర్మా న్. పుం. మనుష్యాణాం ధర్మ ఇవ ధర్మః ఆచారో యస్య సః. మనుష్యులయొక్క ఆచారమువంటి ఆచారము కలవాడు (గు).

మనుష్యస్యేవ ధర్మాః శ్మశ్రులత్వాదిః అస్య. మనుష్యులకు వలె మీసములు మున్నగునవి కలవాడు (షీ).

6. ధనదః అ. పుం. ధనం దదాతీతి. 'డు దాఞ్ దానే'. ధనము నిచ్చువాడు. ధనం దయతే రక్షతీతి వా. 'దేఙ్ రక్షణే'. ధనమును రక్షించువాడు (గు).

7. రాజరాజః అ. పుం. రాజ్ఞాం యక్షాణాం రాజా. జక్కుల రేడు (గు).

8. ధనాధిపః అ. పుం. ధనస్య అధిపః. ధనమునకు అధిపతి (గు).

9. కిన్నరేశః అ. పుం. కిన్నరాణా మీశః. కిన్నరులకు ప్రభువు (గు).

10. వైశ్రవణః అ. పుం. విశేషేణ శృణోతీతి విశ్రవాః. తస్యాపత్యమ్. విశేషముగా వినెడివాడు విశ్రవస్సు. అతని కొడుకు వైశ్రవణుడు (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. పౌలస్త్యః అ. పుం. పులస్త్యస్య గోత్రాపత్యమ్. పులస్త్యుని వంశమునందు పుట్టినవాడు (గు).

పులస్తే ర్గోత్రాపత్యమ్. 'పులస్తి' యను మహర్షి వంశమున పుట్టినవాడు. (క్షీ).

12. నరవాహనః అ. పుం. నరో వాహనం యస్య సః. నరుడు వాహనముగా కలవాడు (గు).

13. యక్షః అ. పుం. యక్ష్యతే పూజ్యత ఇతి యక్షః. 'యక్ష పూజాయామ్'. పూజింపబడువాడు. యక్షజాతిత్వా ద్వా. యక్షజాతియందు పుట్టినవాడు (గు).

ఈం లక్ష్మీ మక్ష్ణోతి వ్యాప్నోతి. 'అక్షూ వ్యాప్తౌ'. సంపదను వ్యాపించువాడు. యజతి శివమ్. శివుని పూజించువాడు. ఇజ్యతే లోకేన వా. లోకముచే పూజింపబడువాడు. (రా).

14. ఏకపిఙ్గః అ. పుం. ఏకం చక్షుః గౌరీశాపాత్ పింగళవర్ణం జాతం యస్య సః. పార్వతీదేవి శాపమువలన పచ్చనైన ఒక కన్ను కలవాడు (గు).

ఏకపింగః పింగశైకనేత్రః. అతో భాగురిణా 'హర్యక్ష' ఉక్తః (క్షీ).

15. ఐలబిలః అ. పుం. ఇలబిలాయాః స్త్రియాః అపత్యమ్. ఇలబిల యనెడు స్త్రీయొక్క కొడుకు. లడయో రభేదాత్ ఇడబిట్ భ్రాతా అస్యేతి ఐడబిడః. ఇడబి ట్టనెడి తమ్ముడు కలవాడు (గు).

16. శ్రీదః అ. పుం. శ్రియం దదాతీతి. 'డు దాఞ్ దానే' సంపద నిచ్చువాడు (గు).

శ్రియం దయతే. "దేఙ్ ప్రతిదానే' (రక్షణే). ధనమును కాపాడువాడు (రా)

17. పుణ్యజనేశ్వరః అ. పుం. పుణ్యజనాః యక్షా వా రాక్షసా వా. తేషా మీశ్వరః. యక్షులు గాని, రాక్షసులు గాని పుణ్యజను లనబడుదురు. వారల కీశ్వరుడు (గు).

ఈ 17 కుబేరుని పేర్లు.

అస్యోద్యానం చైత్రరథం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. చైత్రరథమ్ అ. న. చిత్రరథో నామ గంధర్వరాజః.తేన నిర్మితమ్. చిత్ర రథు డను గంధర్వరాజు చేత నిర్మింపబడినది (గు).

చిత్రరథేన నిర్వృత్తమ్ (రా).

ఈ 1 కుబేరుని ఉద్యానము పేరు.

పుత్రస్తు నలకూబరః.

1. నలకూబరః అ. న. నలస్యేవ కూబరో రథావయవో యస్య సః. నలుని యొక్క రథావయవమువంటి రథావయవము కలవాడు. నలే కమలే కూయతే కీర్త్యతే ఇతి నలకూః. లక్ష్మీః. 'కూ శబ్దే''. తయా ప్రీయతే ఆభిలష్యతే వా. 'ప్రీఙ్ తర్పణే కాంతౌ చ ' నల మనగా కమలము. అందు కీర్తింపబడునది లక్ష్మి. అమెచేత కోరబడువాడు (గు).

నడః కూవరం రథావయవోఽస్య - నడకూబరః. ఒక విధమగు తృణ జాతికి చెందిన నొగ (రథావయవము) కలవాడు (క్షీ.)

త్రికాండశేషే తు — 'పుత్రౌ తు నలకూబరౌ' ఇత్యుక్తమ్. తత్తు 'నాసత్యౌ' ఇతివ దౌపచారికం బోధ్యమ్. నలకూబరమణిగ్రీవయో స్తత్పుత్రయోః పురాణ ప్రసిద్ధత్వాత్. 'నలకూబరమణిగ్రీవా వితి ఖ్యాతౌ శ్రియాన్వితౌ' ఇతి భాగవతమ్. త్రికాండశేషమునుబట్టి నలుడు కూబరుడు కుబేరుని ఇద్దరు కుమారులు. నాసత్యు లని అశ్వినీదేవత లిరువురకును పేరయినట్లు, నలకూబరౌ అని ఉభయు లకు ఔపచారికమైన ఏకనామము కావచ్చును. నలకూబర-మణిగ్రీవులు కుబేర పుత్రులని పురాణప్రసిద్ధి (రా).

ఈ 1 కుబేరుని కొడుకు పేరు.

కైలాసః స్థానమ్—

1. కైలాసః అ. పుం. కేలీనాం సమూహః కైలమ్. తేన ఆస్యతే స్థీయతే ఇతి కైలాసః. 'ఆస ఉపవేశనే'. కేలి సమూహము కైలము, దానిచేత ఉండబడునది. ఆ శిరసి శివయో ర్లాసో నృత్య మస్మిన్నితి వా. శిఖరభాగమందు పార్వతీ పర మేశ్వరుల నాట్యము కలది. కేలయో ర్జలభూమ్యోః ఆసనం స్థితిః యస్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేలానః = స్ఫటికం; తస్యాయం కైలాసః. జలభూములయం దుండునది కనుక కేలాసము అనగా స్ఫటికము. దాని సంబంధమైనది (గు).

కే జలే లసన మస్య. నీటియం దిది విలసిల్లును (క్షీ).

ఈ 1 కుబేరస్థానమునకు పేరు.

అలకా పూః-

అలకా ఆ. స్త్రీ. అలయతి భూషయతి స్వస్థాన మిత్యలకా. 'అల భూషణ పర్యాప్తి శక్తి వారణేషు'. తా నుండు చోటు నలంకరించునది (గు).

ఈ 1 కుబేరుని పట్టణమునకు పేరు.

విమానం తు పుష్పకమ్. 70

1. పుష్పకమ్ అ. న. పుష్పకమివ పుష్పకమ్. పుష్పకమువలె నుండునది. కుబేరుని విమానము (గు).

పుష్ప్యతి. 'పుష్ప వికసనే'. వికాసము పొందునది (రా).

ఈ 2 కుబేరుని విమానము పేరు.

స్యా త్కిన్నరః కింపురుష స్తురఙ్గవదనో మయుః.

1. కిన్నరః అ. పుం. కించిన్నరః కిన్నరః. ఇతని శరీరము కొంచెము నరాకారమై యుండును. కుత్సితో నరో వా. అశ్వముఖత్వము విజాతీయము కనుక కుత్సితమైన నరుడు (గు).

2. కింపురుషః అ. పుం. కించిత్ పురుషః కింపురుషః. ఇంచుక మానుషాకృతి కలవాడు (గు).

కుత్సా చ కస్యచి న్నరముఖాశ్వకాయత్వాత్, కస్యచి దశ్వముఖ నర శరీరత్వాత్. నిందింపదగియుండుట యొకనిలో నరముఖము - అశ్వశరీరము చే అగుచో వేరొకనిలో అశ్వముఖము - నరశరీరములు కలిగియుండుట చేత (రా).

3. తురఙ్గవదనః అ. పుం. తురంగస్యేవ వదనం యస్య సః. గుర్రము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక్క ముఖమువంటి ముఖము కలవాడు (గు).

4. మయుఃఉ. పుం. మయతే వినిమయత ఇతి మయుఃఉ. 'మేజ్ ప్రణిధానే'. కామరూపి కనుక రూపవినిమయము చేసికొనువాడు.

మయతే వినిమయతే. 'మయ గతౌ' (వి) మినోతి ఇతి మయుఃఉ. 'డు మిఞ్ ప్రక్షేపణే' (రా).

ఈ 4 కిన్నరుల పేర్లు.

నిధి ర్నా శేవధిఃఇ

1. నిధిఃఇ. పుం. నితరాం ధీయతే అస్మిన్నితి నిధిఃఇ. 'డు ధాఞ్ ధారణ పోషణయోఃఇ' మిక్కిలి రక్షింపబడునది (గు).

నియతం ధీయతే (క్షీ). నితరాం దధాతి పోషయ త్యనేన. నిధీయతే వా. 'ధి ధారణే' (రా).

2. శేవధిఃఇ. పుం. శేవం స్థాప్యధనం ధీయతేఽస్మి న్నితి. శేవ మనగా స్థాప్యధనము. అది దీనియందు ఉంచబడును. నా = పుంలింగము. ఇది కాకాక్షి న్యాయముచేత నిధిశేవధిశబ్దములు రెంటియందును అన్వయించుచున్నది (గు).

శేవ్యతే శేవం స్థాప్యధనం ధీయతేఽస్మిన్ (క్షీ). శే కల్యాణే మోహే వా. తస్యావధిఃఇ అథవా శేతే అనేన శేవం సుఖమ్. శేవం ధీయతేఽస్మిన్. శేవ మనగా శుభము లేక మోహము దాని కవధి. లేదా శేవమున సుఖము. అది యిందు కలదు కాన శేవధి (రా).

ఈ 2 నిధి పేర్లు.

భేదాఃపద్మశఙ్ఖాదయో నిధేఃఇ. 71

[మహాపద్మశ్చ పద్మశ్చ శఙ్ఖో మకరకచ్ఛపౌ, (33)
ముకున్దకున్దనీలాశ్చ వరశ్చ నిధయో నవ.] (34)

పద్మశంఖాదయో నిధేర్భేదాఃఇ. పద్మశంఖాదులు నిధిభేదముల నామములు.

1. పద్మఃఅ. పుం. పద్యత ఇతి పద్మఃఅ. 'పద్ఌ గతౌ సేవాయాం చ.' సేవింపబడునది (గు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్మా లక్ష్మీ రస్మిన్న స్తి. ఇందు పద్మ ఆనగా లక్ష్మీ కలదు (రా).

2. శఙ్ఖః అ. పుం. దుఃఖం శమయతీతి శంఖః. 'శము ఉపశమనే'. దుఃఖమును శమింపజేయునది (గు).

శామ్య త్యంబు దుఃఖం వా ధ్మాతే నానేన. ఇది యూదుటచే జలము గాని, దుఃఖముగాని శమించును(రా).

3. మహాపద్మః అ. పుం. మహాంశ్చాసౌ పద్మశ్చ. గొప్పదైన పద్మము (గు).

4. మకరః అ- పుం. మకర ఇవ గ్రహీతు మశక్యత్వాత్ మకరః. మొసలి వలె గ్రహింప నశక్య మైనది. (గు).

5. కచ్ఛపః అ. పుం. కూర్మవత్ స్థితత్వాత్ కచ్ఛపః. కూర్మమువలె నుండునది (గు).

6. ముకున్దః అ. పుం.
7. కున్దః అ. పుం.
} కమనీయత్వాత్ ముకున్దః. కున్దశ్చ. ఒప్పుచుండునది కనుక ముకుందము. కుందమును (గు).

8. నీలః అ. పుం. నితరాం ఈద్యతే నీలః. 'ఈడ స్తుతౌ'. మిక్కిలి కొనియాడబడునది (గు).

9. వరః అ. పుం. ప్రియత ఇతి వరః 'వృఞ్ వరణే' వరింపబడునట్టిది. పా. చర్చా. చర్చ్యతే ఇతి చర్చా 'చర్చ అధ్యయనే'. స్మరింపబడునది (గు).

ఇవి నవనిధు లనబడును.

... — ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. వ్యోమవర్గము

ద్యోదివౌ ద్వే స్త్రియా మభ్రం వ్యోమ పుష్కర మమ్బరమ్,
నభోఽన్తరిక్షం గగన మనన్తం సురవర్త్మ ఖమ్. 1
వియ ద్విష్ణుపదం వా తు పుం స్యాకాశవిహాయసీ,
[విహాయసోఽపి నాకోఽపి ద్యురపి స్యా త్త్ర దవ్యయమ్, (1)
తారాపథ శ్శబ్దగుణో మేఘుద్వారం మహాబిలమ్]. (2)

1. ద్యౌ: ఓ. స్త్రీ.
2. దివ్ వ్. స్త్రీ. } దీవ్యతీతి ద్యౌ:, దివ్ చ, 'దివ్ క్రీడాదౌ' ప్రకాశించునది(గు).

3. అభ్రమ్ అ. న. న భ్రమతి అమూర్తత్వాత్ అభ్రమ్. 'భ్రమ చలనే' అమూర్త మైనందున చలింపనిది. న భ్రాజత ఇత్యభ్రమ్. 'భ్రాజృ దీప్తౌ'. అమూర్త మైనందున ప్రకాశింపనిది (గు).

న బిభర్తి కించిత్. 'డు ధాఞ్ ధారణపోషణయోఃఁ'. ఏమియు భరించ దు. యద్వా అపో భ్రంశం త్యస్మాత్. దీనినుండి జలము పడును. యద్వా అభ్రతి స్థైర్యం గచ్ఛతి. 'అభ్ర వభ్ర మభ్ర చర గత్యర్థాఃఁ' స్థిరముగా నుండునది.

4. వ్యోమన్. న. విశ్వం వ్యయతి సంవృణోతీతి వ్యోమ. 'వ్యేఞ్ సంవరణే' విశ్వమును వ్యాపించునది. విశేషేణ అవతి అవకాశదానేనేతి. 'అవ రక్షణే' విశేషముగా అవకాశ మిచ్చి రక్షించునది. (గు).

5. పుష్కరమ్ అ. న. పుష్ణతి అవకాశ మితి పుష్కరమ్. 'పుష పుష్టౌ' అవకాశమును పోషించునది. పుష్క- ముదకం రాతీతి వా. 'రా దానే'. ఉదకము నిచ్చునది (గు).

పుష్ణాతీతి పుష్కరమ్. 'పుష పుష్టౌ'. పోషించునది (వి).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. అమ్బరమ్ అ. న. అమ్బతే శబ్దాయత ఇతి. 'అబి శబ్దే'. శబ్దగుణక మగుటవలన ప్రాయుచుండునది (గు)

7. నభః న్. న. మేఘైః న భాతీతి. 'భా దీప్తౌ' మబ్బులచేత ప్రకాశింపనిది.

న బభస్తి భాతి (క్షీ). నహ్యతే మేఘైః. 'ణహ బంధనే'. మేఘములచే బంధింపబడును. నభతే ఇతి నభః. 'ణభ హింసాయామ్' హింసించునది(రా).

8. అన్తరిక్షమ్ అ. న. అన్తః ఈక్ష్యతే జగదస్మిన్ని త్యంతరిక్షమ్. 'ఈక్ష దర్శనే'. దీని లోపలను జగత్తు చూడబడును. అంతః ఔషాణి నంత్యస్మిన్నితి. నక్షత్రము లిందు గలవు (గు).

ద్యావాపృథివ్యో రంత రీక్ష్యతే వా. "ఈక్ష దర్శనే" భూమి స్వర్గముల నడుమ అగపడునది (క్షీ).

9. గగనమ్ అ. న. గచ్ఛం త్యనేన దేవాః ఇతి గగనమ్. "గమ్ఌ గతౌ" దీని మార్గమువలన దేవతలు పోవుదురు. గచ్ఛ త్యత్ర ఖగజాతి రితి వా. పక్షిజాతి యిచ్చట సంచరించును (గు).

గచ్ఛం త్యనేన, అస్మిన్ వా. (రా) దీనిచే లేదా దీనియందు సంచరింతురు (రా).

10. అనన్తమ్ అ. న. న విద్యతేఽంతో యస్య తత్ అనంతమ్. అంతము లేనిది (గు).

11. సురవర్త్మ న్. న. సురాణాం వర్త్మ. సురలయొక్క మార్గము (గు).

12. ఖమ్ అ. న. ఖనతి జ్ఞానమితి ఖమ్. నీరూపత్వా ద్దుర్జ్ఞేయ మిత్యర్థః. 'ఖను అవదారణే' రూపము లేనిది కనుక బుద్ధిచేత తెలియగూడనిది (గు).

ఖన్యతే ఇతి ఖమ్ (క్షీ). ఖబతి అస్మిన్. 'ఖర్బ గతౌ' (రా).

13. వియత్ త్. న. వియచ్ఛతి నోపరమతే ఇతి. 'యము ఉపరమే' ఎడ తెగక యుండునది (గు).

వియచ్ఛతి న విరమతి వియత్ (క్షీ). వి విశ్వతః ఏతి వ్యాప్నోతి ఇతి వియత్. 'ఇణ్ గతౌ'. ఎల్లెడల వ్యాపించునది (రా).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14. విష్ణుపదమ్ అ. న. విష్ణోః పదం విష్ణుపదమ్. విష్ణువునకు స్థానము (గు).

విష్ణోః పదం ఆస్పదం స్వరూపం వా. విష్ణువునకు ఆస్పదము లేక స్వరూపము (రా).

15. ఆకాశమ్ అ. ష్ణ. ఆసమంతాత్ కాశన్తే సూర్యాదయః అత్రేతి వ్యాకాశమ్. 'కాశృ దీప్తౌ'. దీనియం దంతటను సూర్యాదులు ప్రకాశింతురు. ఆసమంతాత్ కాశత ఇతి వా. అంతట ప్రకాశించునది (గు).

16. విహాయాః స్. ష్ణ. విశేషేణ హయతి గచ్ఛతి సర్వ మస్మిన్నితి విహాయాః. 'హయ గతౌ'. దీనియందు విశేషముగా నన్నియు సంచరించును. జిహీతే సర్వం విహాయాః 'ఓ హాఙ్ గతౌ'. సర్వము దీనిని పొందును (గు).

విజహాతి సర్వమ్ (క్షీ). విశేషేణ హాయయతి గమయతి విమానాదీన్. 'హయ గతౌ' విమానాదులను విశేషించి పోవజేయునది. విజహాతి భువం వా. భూమిని వీడునది (రా).

అభ్రశబ్దాది సర్వం క్లీబమ్. ఆకాశవిహాయశ్శబ్దౌ పుంలింగే చ. ఇచ్చట ఆకాశవిహాయశ్శబ్దములకు రెంటికి 'వా పుంసి' అనుటవలన షష్ఠాంతరమందు పుంలింగమును కలదు.

ఈ 16 ఆకాశము పేర్లు. (రా).

.....

3. దిగ్వర్గము

దిశస్తు కకుభః కాష్ఠా ఆశాశ్చ హరితశ్చ తాః.

1 దిశః శ్. స్త్రీ. దిశం త్యవకాశ మితి దిశః. 'దిశ అతిసర్జనే' అతిసర్జనం దానమ్. అవకాశము నిచ్చునవి. ప్రాచీయం దక్షిణేయ మిత్యతిదిశ్యంత ఇతి వా. ప్రాగ్దక్షిణాదిభేదములచేత వ్యపదేశింపబడునవి (గు).

భాగురిమతేన టాపి దిశా ఇత్యపి.

2. ककుభः భ్. స్త్రీ. కేన సూర్యేణ స్కుభ్నంతి ద్యోతంత ఇతి ककుభः. సూర్యునిచేత ప్రకాశించునవి. కం ఉదకం వాయుం వా స్కుభ్నంతి విస్తార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యంతీతి కకుభః. 'స్కుభి ధ్యుతా విస్తారే చ'. ఉదకమునైనను గాలినైనను విస్తరింపజేయునవి (గు).

కకతే ఇతి కకుప్. 'కక లౌల్యే'. కేన ఆదిత్యేన జలేన వా కుత్సితాని భాని నక్షత్రాణి అత్రేతి. సూర్యుడు లేక నీటిచే కాంతిహీనములైన చుక్కలు కలది. టాబన్తోఽపి 'ककुभा' ఇతి కేచిత్. ककुభా అని ఆకారాంత స్త్రీలింగరూపమును కలదని కొందరు (రా).

3. కాష్ఠాఃఆ స్త్రీ కాశన్తే ఇతి కాష్ఠాః. 'కాశృ దీప్తౌ' ప్రకాశించునవి (గు).

4. ఆశాఃఆ. స్త్రీ. ఆసమంతాత్ అశ్నువత ఇత్యాశాః. 'అశూ వ్యాప్తౌ' వ్యాపించి యుండునవి (గు).

5. హరితఃత్. స్త్రీ. హరంతి తమాంసీతి హరితః. 'హృఞ్ హరణే'. తమస్సులను హరించునట్టివి. హర్యతే ఆభి రప్రతీతిరితి హరితః. వీనిచే అజ్ఞానము హరింపబడును (గు)

తాః ఇతి తచ్ఛబ్దసాహచర్యాత్ దిగ్వాచకాః పంచ స్త్రీలింగాః. తాః అనెడి తచ్ఛబ్ద సాహచర్యమువలన ఈ దిగ్వాచకశబ్దములు 5 ను స్త్రీలింగములు.

ఈ 5 దిక్కులకు పేర్లు.

ప్రాచ్యవాచీ ప్రతీచ్య స్తైః పూర్వదక్షిణపశ్చిమాః,
ఉత్తరా దిగుదీచీ స్యాత్-

1. ప్రాచీఈ. స్త్రీ. ప్రాక్ ప్రథమం అంచత్యస్యాం రవి రితి ప్రాచీ. ప్రథమమున సూర్యుడు ఈ దిక్కున పొడమును కనుక ప్రాచి (గు).

ప్రాథమ్యే ప్రశబ్దోఽత్ర. ప్రాంచతి ప్రాప్నోతి సూర్యమ్. 'అఞ్చు గతి పూజనయోః'. మొదటగా ఈ దిక్కు సూర్యుని పొందుచున్నది (రా).

2 అవాచీఈ. స్త్రీ. అవాక్ అంచతి దక్షిణాయనే నాస్యాం రవి రిత్యవాచీ. మధ్యాహ్నమున సూర్యుడు దీనిని పొందును కనుక అవాచి (గు).

మధ్యేఽర్కోఽఞ్చ త్యస్యామ్. అవో మధ్యార్థే. ఈ దిక్కున పగటి నడుమ సూర్యుడు పొడమును. అపాచీతి కాత్యః జపాదిత్వాత్ (క్షీ). పా-అపాచీ. అహ్నో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్యేఽఞ్చ త్యస్యామ్. అప ఇత్యవ్యయం మధ్యార్థే. అపదిశ మితివత్. అపాంచతి సూర్యమ్ ఇత్యుచితమ్. అవాచీ త్యపపాఠ ఏవ. అవపూర్వ స్యాఞ్చతే రధోముఖీభావే వృత్తేః. స్వామీ త్వవశబ్దన్య మధ్యార్థతా మాహ. అప అను అవ్యయము మధ్య మను అర్థము కలది. కావున అపాచీ అనునదియే తగిన పాఠము. అవాచీ అనునది అపపాఠము. అవ పూర్వకమగు అఞ్చ్ధాతుపునకు తల పంచుట అర్థము. క్షీరస్వామి అవ శబ్దమునకు మధ్యమను అర్థము చెప్పెను (రా).

3. ప్రతీచీ ఈ. స్త్రీ. ప్రతి పశ్చాత్ దివసావసానే అస్యాం అంచతి సూర్యో ఽస్తమేతీతి ప్రతీచీ. 'అఞ్చ్ గతిపూజనయోః.' సాయంకాలమందు సూర్యుడు ఈ దిక్కున అస్తమించును కనుక ప్రతీచి (గు).

ప్రతి పశ్చాత్ దినా న్తేఽఞ్చతి సూర్యమ్. సూర్యోఽస్యామ్ ఇతి తు దుష్టమ్ (రా).

4. ఉదీచీ ఈ. స్త్రీ. ఉత్ ఊర్ధ్వ మఞ్చ త్యస్యా ముత్తరాయణేన రవిరి త్యుదీచీ. దీనియందు సూర్యుడు త్తరాయణముచేత నూర్ధ్వగతి పొందును (గు).

ఉత్తర మఞ్చ త్యర్కమ్. ఉత్కా న్తం దృష్టిపథ మఞ్చతి సూర్యం వా. అస్యామితి తు న యుక్తమ్ (రా).

ప్రాచీ, అవాచీ, ప్రతీచీ, ఉదీచీ ఇతి పూర్వ దక్షిణ పశ్చిమో త్తరదిశాం క్రమేణ నామాని. ప్రాచి, అవాచి, ప్రతీచి, ఉదీచి అనునవి క్రమముగా తూర్పు దక్షిణము, పడమర, ఉత్తరము ఈ దిక్కులకు పేర్లు (గు).

1. పూర్వా ఆ. స్త్రీ. పూర్వత్వాత్ పూర్వా. మొదటిది (గు).

ఇతరదిగ్భ్యశ్చ ఆద్యా పూర్వా (వి).

2. దక్షిణా ఆ. స్త్రీ. దక్షతే వర్ధతే దక్షిణా. 'దక్ష వృద్ధౌ' వృద్ధి పొందునట్టిది. (గు).

3. పశ్చిమా ఆ. స్త్రీ. పశ్చా దృవా పశ్చిమా. వెనుకదిక్కు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. ఉత్తరా ఆ. స్త్రీ. ఉత్తరతి మేర్వాదిభ్య ఇత్యుత్తరా. 'తృ ప్లవన తరణయోః. మేర్వాదులను దాటియుండునది (గు).

ఉదూర్ధ్వం తరం త్యత్ర. ఇచట ఊర్ధ్వమున కేగుదురు (రా).

క్రమముగా 4 దిక్కులకు పేర్లు.

దిశ్యం తు త్రిషు దిగ్భవే,
[అవాగ్భవ మవాచీన ముదీచీన ముదగ్భవమ్, (3)
ప్రత్యగ్భవం ప్రతీచీనం ప్రాచీనం ప్రాగ్భవం త్రిషు.] (4)

1. దిశ్యమ్ అ. న. దిశి భవమ్. దిక్కులయందు పుట్టినది దిశ్య మనబడును. త్రిషు లింగేషు వర్తతే. (అవాక్ దక్షిణస్యాం భవం అవాచీనం - దక్షిణదిక్కున పుట్టినది. ఉదక్ ఉత్తరస్యాం భవం ఉదీచీనం - ఉత్తర దిక్కున పుట్టినది. ప్రత్యక్ ప్రతీచ్యాం భవం ప్రతీచీనం - పశ్చిమమున పుట్టినది. ప్రాక్ ప్రాచ్యాం భవం ప్రాచీనమ్ - తూర్పున పుట్టినది. ఏతే త్రిషు వర్తంతే. ఇవి మూడు లింగముల యందును వర్తించును) (గు).

ఇన్ద్రో వహ్నిః పితృపతి ర్నైర్ఋతో వరుణో మరుత్, 2
కుబేర ఈశః పతయః పూర్వాదీనాం దిశాం క్రమాత్

ఇంద్రాదయ ఈశాంతా అష్టౌ శబ్దాః క్రమాత్ పూర్వాదీనాం దిశాం విదిశాం చ పతయః. ఇంద్రుడు, అగ్ని, యముడు, నిర్ఋతి, వరుణుడు, వాయువు, కుబేరుడు, ఈశానుడు వీర లేనమండ్రు వరుసగా తూర్పు మొదలైన యెనిమిది దిక్కులకు పాలకులు (గు).

ఐరావతః పుణ్డరీకో వామనః కుముదోఽఞ్జనః, 3
పుష్పదన్త స్సార్వభౌమ స్సుప్రతీకశ్చ దిగ్గజాః.

1. ఐరావతః అ. పుం. ఇరా ఆపః అస్మిన్ సంతీతి ఇరావాన్ సముద్రః, తస్మిన్ జాతః. సముద్రమునందు పుట్టినది (గు).

